వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 20 పేజీలు: 10+4 వెల: 6.50



వాసెల్ గత వారంలోజల్లిన మెరుపులు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


చండీఘర్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సీరియస్

5లో

ఆదివాసీ మహిళ కావడం ముర్ముకు అనర్హతా: రాహుల్






సోమవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లోకాయుక్త నివేదికను అందజేసిన అధికారులు

# అక్రమాలపై లోకాయుక్త కొరడా

**గవర్నర్‌కు వార్షిక నివేదిక సమర్పించిన అధికారులు**

**గత సంవత్సరం వచ్చిన 2,813 కేసులు**

**సమస్యల పరిష్కారంలో గట్టి కృషి**

**కర్నూలు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** లోకాయుక్త రాష్ట్రంలో పారదర్శకత జవాబుదారీతనం, నైతిక పాలనను కొనసాగించేందుకు కట్టుబడి ఉందని... వివిధ సవాళ్లను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని లోకాయుక్త రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త అధికారులు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించిన 2023 సంవత్సరం వార్షిక నివేదికను సోమవారం లోకాయుక్త రిజిస్ట్రార్ విడుదల చేశారు. అందులో వివరాలిలాఉన్నాయి. సదరు నివేదిక లోకాయుక్తయొక్క కార్య కలాపాలు, విజయాలు మరియు ఏడాది పొడవునా ఎదుర్కొన్న సవాళ యొక్క లోతైన అవలోకనాన్ని తెలియజేస్తుంది. పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడం మరియు ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి ఆరోపణలను విచారించడం వంటి >>2

# సాగుకు మరింత చేయూత

- యాంత్రీకరణకు ప్రాధాన్యం
- 40 శాతం రాయితీపై యంత్రపరికరాలు
- పంటకోత, నూర్పిళ్లలో ఆధునిక విధానాలు అవలంబించాలి: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. వీటి వలన రైతులకు మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయరంగంలో యాంత్రీకరణ వలనకలిగే ప్రయోజనాల గురించి రైతులకు సిఎం జగన్ లేఖా రూప సందేశాలనుపంపించారు. ఇప్పటికే మన ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లును అందించింది. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారురైతు భరోసా కేంద్రాలు,అనుసంధాన బహళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్ని కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు,బహుళార్ధక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితర అంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీచేసారు.

తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టీవి వ్యవస్థ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు.మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు. వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పుటికప్పుడు ఇందుకు సంబంధించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.రాష్ట్ర ఆర్ధిక వ్యవస్ధలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవ సాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు. మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్ధికసహకారంతో ఈ >>2

## డేటా నమోదుకాని లక్షపైగా వలంటీర్లు

రూ. 617 కోట్ల అవినీతి : నాదెండ్ల 6లో

## విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు

ఇక స్పీకర్‌దే తుది నిర్ణయం 2లో

## కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన 2లో






సోమవారం యుపిలోని సంభల్‌లో కల్కిధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోదీ

# కౌలు రైతులకు వ్యవసాయ రుణాలిస్తాం



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలను ఇచ్చి ఆదుకోవాలనేది సిఎం జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెల్లడించారు. ఈ విషయంలో బ్యాంకర్లు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108శాతం లక్ష్యాన్ని సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన 226వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. బుగ్గన సమావేశంలో మాట్లాడుతూ 2023-24 వార్షిక రుణ ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా 4లక్షలు 43వేల కోట్ల రుణాలను అందించాలని నిర్ణయించగా డిసెంబరు నెలాఖరు నాటికి 4లక్షల 77వేల 234 కోట్ల రుణాలను అందించి 108శాతం లక్ష్యాలను సాధించామన్నారు. దీనిలో ప్రాధాన్యతారంగానికి రూ.2.88లక్షలు, వ్యవసాయ రుణాలకు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానంగా గత సమావేశం కార్యచరణ ప్రణాళిక అమలు నివేదికను, డిసెంబరు 2023 బ్యాంకింగ్‌కు ఇండికేటర్స్ 2023-24 వార్షిక ఋణ ప్రణాళిక సాధించిన ప్రగతి,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు,ఫైనాన్షియల్ ఇన్క్యూజన్, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వాలు. ఆర్బీఐ ఆన్ గోయింగ్ ప్రచార కార్యక్రమాలు తదితరాంశాలపై చర్చించామన్నారు. పాడి పరిశ్రమాభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలో కోళ్ళ పెంపకం, మత్స్య ,పరిశ్రమ రంగాలు అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు.. ఈ రెండురంగాల్లోని రైతులకు అన్నివిధాలుగా తగినరుణ సహాయం అందించి ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏపీ ఇన్‌ఛార్జ్ రాజేష్ కె మహానా, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్,యుబిఐ జీఎం, ఎస్ఎల్బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు, జీఎం గుణనాథ్ గమి,ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత, వివిధ బ్యాంకుల రాష్ట్రస్థాయి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# సాగుకు మరింత చేయూత

>> వెసులుబాటు కల్పించామన్నారు. ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్ఠంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్ఠంగా రూ.1.20 కోట్ల నుంచి రూ.1.30కోట్లను ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకార సంఘాలకు విస్తరింపచేయాలన్నారు. యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని అద్దెకు ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇవ్వుకో వచ్చు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతు ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కి తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే పంటలకు స్థిరీకరణ నిధి ఉపయోగిస్తాం దన్నారు. ఈ ఏడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయంలో సెంద్రియ విధానాలను ప్రోత్సహిస్తూ, ఆధునికంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడతలవారీగా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు. యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పనిముట్ల కోసం సహకార



సోమవారం ప్రతాప్‌ఘర్ జిల్లాలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# ప్రపంచస్థాయి రికార్డు సాధించిన నాలుగు నెలల పాప



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లిదండ్రులనే సరిగ్గా గుర్తించలేని వయస్సులో 120 చిత్రాలను గుర్తించడం ద్వారా నాలుగునెలల పాప ప్రపంచస్థాయి గుర్తింపును పొందింది. కృష్ణా జిల్లాకు చెందిన కైవల్య (నాలుగునెలలు) పసికూన 120 రకాల చిత్రాలను గుర్తుపడుతుంది. ఇది విచిత్రంగా అన్పించినానిజమే. ఏఫోటోనైనా చూపించి ఇందులో ఫలానా పక్షి, కూరగాయలు, జంతువులు ఏమిటంటే చేయి చూపించి,బోసి నవ్వులు నవ్వుతుంది. చిన్న వయస్సు నుంచే పిల్లలకు కనుచూపు మంచిగా ఉండాలంటే వారిచేత అన్ని వస్తువులు గుర్తుపట్టింప చేయాలని కైవల్య తల్లి హిమకు తెలిసిన వారు సలహా ఇచ్చారు. ఆయా ఛాయా చిత్రాలను చూపించి గుర్తుపట్టించే ప్రయత్నం చేసింది. క్రమంగా కైవల్య వాటిని గుర్తుపట్టడం ప్రారంభించింది. అలా 120 చిత్రాలను, ఛాయా చిత్రాలను చూపించడం ప్రారంభించింది. కైవల్య చాలా చురుగ్గా వాటిని గుర్తించ సాగింది. దాంతో హిమ ఈ విషయాన్ని మిత్రులకు చెప్పగా వరల్డ్ రికార్డు బుక్ సంస్థలకు పంపాలని నిర్ణయించుకుంది. ఒక సంస్థకు ఈ విషయాన్ని వివరించి రాసి పంపిస్తే, వాళ్లు కనీసం స్పందించలేదు. మరో సంస్థ వచ్చి పరిశీలించడం కష్టమని తెలిపింది. నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ అతి తక్కువ నిడివిలో సూక్ష్మచిత్రం తీసి పంపాలని సూచనచేసింది. కైవల్య తల్లి అలానే చేసింది, వారు చిత్రాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆమెకు ప్రపంచ రికార్డు బుక్‌లో స్థానం లభించే విధంగా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పంపించారు. ఈ పాపను చూసి ఇతర తల్లిదండ్రులు స్పూర్తి చెందాలనే భావనతో ఈ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని, ఆ విషయానికి తమ సంస్థ ప్రచురించే ప్రపంచ రికార్డుల బుక్‌లో చోటు కల్పిస్తామని వెల్లడించింది. నోబుల్ వరల్డ్ రికార్డు బుక్ సంస్థ పాపకు ఒక పతకాన్ని, ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని ఇతరత్రా పంపించింది.



స్టీరింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీలక్ష్మీ

# అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : శ్రీలక్ష్మి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** విజయవాడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టు మిగిలిన చిన్నచిన్న పనులు సత్వరమే పూర్తి చేయటంతో పాటు పర్యాటకులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ అధికారులనుఆదేశించారు. స్థానిక పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో డాక్టర్ అంబేద్కర్ స్మృతి వనం కార్యలయంలో సోమవారం శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ రీతిలో విజయవాడ నగరం నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం కాంస్య విగ్రహం స్మృతివనం ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు. ఆ మహనీయుని విగ్రహాన్ని చూసేం దుకు దేశవ్యాప్తంగా ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు తరలివస్తున్నారని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యాటకులకు ఏవిధమైన లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని, ఈమేరకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఫుడ్‌కోర్టు అందుబాటులో ఉండేలా చూడాలని, పచ్చదనం పెంపొందించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకో వాలని

### శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో
# ముగ్గురు బినామీల విచారణ పూర్తి
## తదుపరి విచారణ ఐఎఎస్ అధికారి అరవింద్?

**హైదరాబాద్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీఅధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో అతని బినా మీలుగా వున్న ముగ్గురి విచారణను ఎసిబి పూర్తిచేసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసిబి అధికారులు వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేయడం తెలిసిందే. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తుల కేసులో బినామీల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువభాగం కుటుంబసభ్యులు, సన్నిహితులైన బినామీలపేరిట వుండడం విదితమే. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు మొదటి దఫాగా ముగ్గురిని సుదీర్ఘంగా విచారించారు. శివబాలకృష్ణకుజనగాం, యాదాద్రిలో వంద ఎకరాలకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎసిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలు సాగకుండా చూసేందుకు ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. ఇక శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో రెండవ దఫాగా హెచ్ఎండిఎ అప్పటి కమిషనర్ అరవింద్ కుమార్‌ను ఎసిబి అధికారులు విచారించనున్నారని తెలిసింది. సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచారణ చేయనున్నట్లు సమాచారం.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 234959
2nd Prize Rs.7000/- 90321
3rd Prize Rs.3500/-
08648 19661 21018 22215 46470
48822 51656 57499 60209 86111
4th Prize Rs.200/-
2393 3094 4360 5380 6001 6616 7432
8377 9301 9828
5th Prize Rs.100/-
1852 2402 3762 4203 5386 6004 6303
6505 6876 9777
6th Prize Rs.50/-
0153 1273 2444 3869 5317 6846 8140
0271 1361 2445 3916 5440 7087 8404
0343 1493 2678 3940 5528 7165 8420
0447 1525 2806 4228 5534 7182 8778
0578 1599 2950 4308 5600 7215 8813
0590 1613 3114 4343 5708 7317 9060
0598 1738 3180 4405 5750 7334 9210
0655 1854 3204 4407 6069 7502 9315
0822 1962 3369 4585 6097 7601 9553
0897 2193 3436 4608 6135 7607 9681
0945 2209 3531 4706 6379 7662
0970 2284 3562 4821 6424 7953
1068 2309 3620 4954 6538 7954
1142 2417 3662 5008 6544 7982
1253 2436 3819 5313 6603 8023

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 947156
2nd Prize Rs.7000/- 30184
3rd Prize Rs.3500/-
06127 06988 14562 28656 29046
38481 49189 49702 52396 72754
4th Prize Rs.200/-
0044 0114 0402 0852 1754 2655 4069
4654 7338 7974
5th Prize Rs.100/-
1421 1517 2040 3189 4432 4727 5264
5973 7079 8992
6th Prize Rs.50/-
0035 1446 2668 3976 5369 6859 9029
0097 1543 2711 3992 5599 6947 9068
0128 1589 2787 4057 5714 7566 9121
0227 1878 2859 4111 5742 7712 9220
0244 1885 3111 4139 5960 7769 9238
0282 1931 3179 4237 6120 7887 9323
0413 1943 3208 4260 6325 7957 9327
0438 2007 3315 4366 6347 8163 9379
0628 2231 3349 4381 6391 8312 9382
0780 2268 3374 4561 6460 8392 9861
1164 2339 3404 4953 6488 8471
1190 2348 3633 5090 6494 8477
1281 2565 3850 5176 6526 8784
1393 2659 3872 5305 6607 8819
1396 2665 3971 5332 6685 9004

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 324705
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
01066 17254 23540 26471 35946
40656 45335 55601 67779 88706
4th Prize Rs.200/-
1170 1988 2512 2769 6653 7744 8097
8185 8263 9978
5th Prize Rs.100/-
0077 1706 3284 3834 5228 5435 5739
6985 7407 8607
6th Prize Rs.50/-
0022 1004 2866 4277 6179 7572 8844
0056 1036 3066 4347 6189 7824 8882
0105 1125 3072 4524 6257 7847 8962
0120 1264 3140 5001 6490 8038 8990
0193 1624 3181 5057 6755 8163 9082
0328 1702 3194 5220 6768 8232 9229
0375 1864 3462 5292 6776 8358 9398
0376 2002 3500 5318 6819 8406 9472
0414 2218 3620 5352 6955 8452 9511
0645 2293 3731 5392 7004 8587 9824
0737 2384 3922 5635 7043 8613
0903 2398 4028 5802 7063 8640
0941 2579 4076 5821 7093 8696
0952 2622 4085 5933 7379 8743
1002 2812 4268 6038 7421 8802

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 155850
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
14415 19512 27922 37776 57296
62642 66169 78737 78976 87012
4th Prize Rs.200/-
1598 3374 3947 4054 4387 5156 5836
6162 7070 7166
5th Prize Rs.100/-
0094 0097 0594 1035 1269 3049 3739
5794 8187 9558
6th Prize Rs.50/-
0029 1444 2969 4282 5706 7026 8641
0065 1477 3109 4296 5723 7158 8756
0096 1494 3164 4306 5980 7351 8952
0467 1615 3537 4766 6183 7396 9008
0675 1664 3607 4776 6230 7574 9129
0794 2112 3667 5036 6301 7841 9177
0890 2124 3698 5193 6311 7885 9260
1092 2168 3720 5271 6386 7900 9517
1154 2300 3770 5361 6506 7961 9566
1172 2306 3847 5479 6641 8039 9845
1300 2436 3864 5499 6701 8081
1362 2493 4056 5547 6718 8397
1375 2645 4075 5589 6793 8536
1393 2688 4087 5630 6862 8563
1415 2873 4108 5657 6967 8575

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 519160
2nd Prize Rs.7000/- 11334
3rd Prize Rs.3500/-
02575 03055 23849 30009 38495
54348 66926 79735 80444 85274
4th Prize Rs.200/-
0198 3213 3266 5470 5790 6765 7090
7815 9251 9472
5th Prize Rs.100/-
1447 1449 3066 3462 3622 4343 5362
8160 9105 9682
6th Prize Rs.50/-
0024 0860 2274 4284 5609 7185 8826
0129 0943 2536 4301 5724 7274 8881
0152 1045 2782 4311 5754 7305 8940
0202 1157 2884 4524 5784 7756 8991
0225 1286 2964 4601 5974 7853 9211
0245 1308 3016 4629 6119 7991 9474
0341 1328 3201 4649 6138 8008 9495
0357 1554 3331 5073 6395 8072 9554
0368 1582 3337 5114 6467 8260 9674
0465 1757 3345 5127 6695 8374 9988
0503 1893 3407 5285 6813 8411
0509 1914 3800 5289 6990 8449
0550 2151 3831 5407 7058 8459
0564 2176 3981 5442 7093 8703
0845 2209 4143 5564 7160 8706

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647466
2nd Prize Rs.7000/- 00508
3rd Prize Rs.3500/-
04370 28754 34232 34952 44417
67825 69716 84102 84365 87823
4th Prize Rs.200/-
0910 1123 1939 2218 3679 5286 6551
6690 7314 8586
5th Prize Rs.100/-
0186 0401 1008 2525 2735 4203 5024
5402 6703 9862
6th Prize Rs.50/-
0090 1129 3104 5457 6528 7772 9111
0205 1282 3629 5514 6542 7880 9119
0213 1483 3638 5539 6723 7939 9262
0267 1580 3698 5587 6851 7958 9271
0346 1629 3717 5667 6998 8096 9317
0388 1940 3770 5695 7076 8272 9726
0391 1981 3964 5731 7081 8422 9730
0554 2192 4046 5740 7142 8504 9824
0635 2241 4572 5913 7198 8623 9902
0639 2242 4630 5932 7392 8633 9913
0683 2355 4713 6115 7512 8734
0691 2431 4743 6181 7652 8845
0856 2462 4851 6277 7730 8872
0874 2747 5283 6378 7734 8886
1023 2825 5308 6512 7753 8909

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 833862
2nd Prize Rs.7000/- 39314
3rd Prize Rs.3500/-
00181 07309 16942 22007 23868
31570 51257 77598 82540 98259
4th Prize Rs.200/-
1170 2654 3115 3283 5160 5332 6191
8531 9874 9930
5th Prize Rs.100/-
2604 2996 4365 4844 6100 6425 6922
7738 7936 9766
6th Prize Rs.50/-
0013 1980 3110 4665 6255 7907 8921
0025 2042 3170 4784 6399 7935 9020
0187 2225 3443 4985 6574 8033 9068
0291 2245 3524 5012 6602 8145 9211
0433 2246 3580 5156 6614 8159 9255
0489 2309 3854 5227 6902 8331 9442
0558 2372 3901 5320 6992 8350 9475
0657 2445 4011 5377 7112 8368 9567
0693 2523 4226 5478 7172 8373 9666
0769 2620 4235 5605 7275 8392 9923
0974 2774 4238 5632 7385 8433
1402 2819 4248 5918 7473 8466
1450 2838 4270 5980 7482 8702
1536 2954 4378 5991 7801 8775
1836 3034 4565 6237 7895 8783

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 782938
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
02617 02974 21038 33936 56558
57011 71533 81526 98510 99894
4th Prize Rs.200/-
0307 1356 1626 2529 2565 2730 5195
5624 8642 9347
5th Prize Rs.100/-
0356 1761 3124 3477 4771 5392 6829
7890 9158 9215
6th Prize Rs.50/-
0152 1628 2922 4059 5235 7520 8800
0493 2060 3107 4328 5310 7542 8888
0507 2098 3110 4335 5657 7621 8934
0592 2151 3147 4498 5688 7628 9123
0676 2164 3170 4502 5784 7657 9425
0740 2232 3246 4560 5823 7763 9467
0747 2371 3278 4742 6105 7800 9584
0796 2419 3415 4845 6125 7958 9684
0818 2559 3581 4916 6264 8062 9815
0986 2579 3657 4966 6363 8093 9858
1050 2626 3666 4988 6396 8155
1097 2632 3675 4991 6515 8192
1186 2725 3723 5032 6663 8376
1354 2787 3836 5084 7341 8495
1355 2873 3928 5155 7430 8504

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 474808
2nd Prize Rs.7000/- 59263
3rd Prize Rs.3500/-
18184 33185 38208 54717 61608
64459 65799 75972 84711 96073
4th Prize Rs.200/-
2274 3392 3959 4756 4784 5139 5157
5290 6480 9732
5th Prize Rs.100/-
0049 1288 3631 4324 4665 5327 6561
6934 8877 9456
6th Prize Rs.50/-
0364 1804 2837 3911 6184 7836 8868
0396 1827 3022 4069 6237 7962 8894
0527 1871 3038 4434 6267 8135 8928
0531 1917 3066 4780 6479 8136 8988
0746 1947 3097 4791 6555 8195 9092
0837 2183 3160 4925 6589 8226 9190
0838 2275 3241 4982 6608 8306 9206
1018 2342 3297 5009 6942 8345 9291
1107 2361 3312 5242 6982 8349 9639
1146 2380 3387 5530 7103 8428 9843
1223 2477 3576 5656 7105 8453
1296 2570 3584 5990 7208 8471
1417 2631 3599 6017 7382 8676
1568 2666 3762 6121 7415 8735
1663 2702 3861 6181 7771 8861

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 158985
2nd Prize Rs.7000/- 45545
3rd Prize Rs.3500/-
30150 30467 42527 47482 54130
67790 82836 84153 93345 98923
4th Prize Rs.200/-
0263 1787 2443 2609 5804 7522 8747
9492 9769 9935
5th Prize Rs.100/-
0093 1319 1821 2938 3056 4816 7085
7286 7700 8742
6th Prize Rs.50/-
0020 1508 3046 4523 6432 7464 8847
0362 1510 3152 4642 6467 7519 9238
0452 1572 3206 4648 6562 7535 9402
0587 1721 3251 4714 6601 7862 9416
0916 1724 3399 5016 6697 7929 9593
0956 1891 3447 5093 6779 7990 9658
0974 2124 3500 5202 6859 8004 9725
1058 2140 3637 5382 6882 8011 9825
1084 2262 3790 5407 6913 8028 9915
1121 2392 3833 5608 7010 8092 9925
1241 2512 3975 5775 7068 8270
1292 2655 4085 5789 7070 8299
1293 2758 4298 5790 7197 8365
1317 2827 4321 5955 7203 8424
1422 2991 4348 6025 7260 8710

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 948265
2nd Prize Rs.7000/- 72181
3rd Prize Rs.3500/-
15311 15949 26211 37206 48967
59155 61490 72504 83516 94416
4th Prize Rs.200/-
0896 2615 4210 4732 4831 4907 5353
7131 8212 8411
5th Prize Rs.100/-
0780 1332 1535 3357 4553 6575 7523
8959 9161 9281
6th Prize Rs.50/-
0046 1705 3232 4306 5698 7389 9175
0358 1752 3372 4451 5752 7508 9231
0410 1962 3409 4504 5884 7571 9300
0422 2269 3443 4659 6067 7674 9525
0577 2307 3569 4737 6102 7731 9533
0587 2316 3651 5009 6114 7984 9550
0642 2395 3661 5064 6212 8103 9794
0652 2566 3696 5214 6347 8113 9849
0768 2658 3831 5263 6599 8392 9873
0916 2784 4005 5337 6700 8440 9956
1115 2976 4027 5407 6702 8576
1264 2981 4074 5421 6799 8845
1305 3038 4180 5438 6944 8887
1428 3180 4181 5482 7143 8937
1617 3221 4214 5643 7290 9001

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 647274
2nd Prize Rs.7000/- 93769
3rd Prize Rs.3500/-
14311 25335 25750 36238 36966
47576 58387 69137 71840 82938
4th Prize Rs.200/-
1349 2460 3727 4321 5204 6361 7642
8347 9384 9995
5th Prize Rs.100/-
0341 1628 1811 2189 2393 4407 4461
6212 7429 9641
6th Prize Rs.50/-
0024 1250 2138 4261 5135 6702 8581
0117 1267 2281 4269 5200 6745 8640
0174 1465 2322 4274 5217 6752 8749
0210 1504 2398 4344 5435 6800 9035
0215 1514 2564 4452 5463 6803 9097
0233 1627 2575 4515 5798 6884 9160
0269 1684 2596 4684 5981 6987 9202
0329 1708 3130 4785 6062 7172 9952
0624 1758 3243 4813 6252 7547 9958
0737 1847 3325 4855 6265 7830 9973
0745 1902 3582 4871 6297 7877
0787 2052 3709 5050 6519 8153
0980 2073 3900 5073 6554 8162
1064 2083 4035 5108 6562 8215
1076 2107 4212 5120 6664 8259

# విచారణకు రాని వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలు

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఏలపై ఇక చర్య తీసుకునే నిర్ణయం అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్‌దే. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన రెబల్ ఎంఎల్ఏలు ఆనం రామనారాయణరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం భాస్కరరెడ్డిలపై ప్రభుత్వవిప్ ప్రసాదరాజు స్పీకరుకు ఫిర్యాదు చేసారు. ఈ విషయంపై వారిని పలు మార్లు విచారణకు స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశించారు, వారు తగినరీతిలో స్పందించకపోవడంతో తుది విచారణకు నేడు రావాలని ఆదేశించారు స్పీకరు తమ్మినేని. ఇక తుది విచారణ అని ఆయన రెబల్ ఎంఎల్ఏలను ఆదేశించారు. దాంతో ఆయనవారిపై తుదినిర్ణయం తీసుకుంటారన్నారు. ఇక శాసనమండలిలో వైఎస్సార్సీ ఎంఎల్సీలు రామచంద్రయ్య, వంశీకృష్ణలు మండలి చైర్మన్ మోషేన్ రాజు విచారాణకు రావాలని ఇచ్చిన ఆదేశాలకు స్పందించలేదు, దాంతో ఆయన కూడా వారిపై తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# అక్రమాలపై లోకాయుక్త కొరడా

>> ప్రధాన విధులతో పాటు, అనధికార ఇసుక రీచ్లు, ఆక్రమణలు మరియు ఆక్రమ ఇసుక మైనింగ్ సహా రాష్ట్రాన్ని ప్రభావితం చేసే క్లిష్టమైన సమస్యలను లోకాయుక్త చురుకుగా పరిష్కరించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రభుత్వ భూములు నీటి వనరుల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది.

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనైతిక పద్ధతులను పరిష్కరించడంలో లోకాయుక్త క్రియాశీలక పాత్రను గమనించదగ్గ ఉదాహరణగా చెప్పుకోవచ్చు లోకాయుక్త యొక్క రికమండేషన్స్ ప్రయత్నాల ఫలితంగా స్పష్టమైన చట్టపరమైన సవరణలు జరిగి, విద్యుత్ ప్రమాణాల బాధితులకు చెల్లించబడింది. 2023 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఒక ప్రత్యేకతగా నిలుస్తుంది. న్యాయం కోసం అప్రమత్తంగా ఉండటమే కాకుండా, గణనీయమైన ఆర్థిక పునరుద్ధరణకు కూడా, లోకాయుక్త జోక్యాలు దోహదపడి గణనీయమైన మొత్తాలను రికవరీ చేయించడం ద్వారా మొత్తం 41.13 కోట్ల రూపాయలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జను చేయించి, ప్రభుత్వ ఖజానాకి ప్రయోజనం చేకూర్చడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం మరియు నైతిక పాలన సూత్రాలను పటిష్టం చేస్తూ, ప్రజా అధికారులను వారి చర్యలకు జవాబుదారీగా ఉంచడం మరియు దుర్వినియోగమైన నిధులను పునరుద్ధరించేలా చేయడంలో లోకాయుక్త తన దృఢ నిబద్ధతకు ఉదాహరణగా నిలిచింది. ఆధునీకరణ దిశగా అడుగులు వేస్తూ, లోకాయుక్త 2023లో యాక్సెసిబిలిటీ, పారదర్శకత మరియు పబ్లిక్ ఎంగేజ్ మెంట్‌ను మెరుగుపరచడానికి కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ ప్లాట్ఫారమ్ పౌరులకు ఫిర్యాదులు చేయడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మరియు లోకాయుక్త కార్యక్రమాల గురించి తెలియజేయడానికి వినియోగదారులకు స్నేహపూర్వక సంబంధాలకు ఉపకరిస్తుంది.

లోకాయుక్త సంస్థ 2023వ సంవత్సరంలో గణనీయమైన ఫిర్యాదులను ఎదుర్కొంది. మొత్తం 2,813 కేసులు లోకాయుక్త సంస్థ దృష్టికి వచ్చాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించడంలో లోకాయుక్త యొక్క పాత్ర గురించి ప్రజల్లో పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుంది. లోకాయుక్త కార్యాలయం యొక్క శ్రద్ధతో కూడిన ప్రయత్నాల ఫలితంగా 2023వ సంవత్సరంలో 3,026 ఫిర్యాదుల పరిష్కారానికి దారితీశాయి. వేగంగా మరియు సమర్థవంతమైన పరిష్కారానికి లోకాయుక్త సంస్థ తన నిబద్ధతను ప్రదర్శిస్తున్నది. లోకాయుక్త సంస్థ తన అంకితభావం కలిగిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తూ వారి అవిశ్రాంత కృషి సంస్థ యొక్క గొప్ప లక్ష్యాలను సాధించడంలో కీలక ప్రాత వహించాయని శ్లాఘించడమైనది. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించడం. ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించడం మరియు అవినీతిని నిర్మూలించడం మరియు ఆంధ్రప్రదేశ్‌లలో సుపరిపాలనను పెంపొందించే లక్ష్యంలో భాగంగా లోకాయుక్త అధికారుల పాత్ర బాగా ఉందని ఆ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## వారం - వర్జ్యం

తేది:20-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.9.56, ఆరుద్ర మ.12.12
వ.రా.1.14-2.59, దు.ఉ.9.00-9.46
2) రా.10.57-11.43, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి. వాహన యోగం.

**వృషభం :** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ధనమును బాగా ఖర్చు చేస్తారు.

**మిథునం :** ధరఖాస్తులను పంపేటప్పుడు ఒకటికి రెండు మార్లు పరిశీలించుకోండి.

**కర్కాటకం :** దూరంగా ఉన్న ఆత్మీయులతో సంభాషణలు సాగిస్తారు. రుణాలు తీరుస్తారు.

**సింహం :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**కన్య :** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**తుల :** మీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు. ధనలాభం.

**వృశ్చికం :** సహోద్యోగులు లేక అప్పులు అపార్థం చేసుకునే సూచనలున్నాయి. ధనలాభం.

**ధనుస్సు :** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**మకరం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. వస్తులాభం.

**కుంభం :** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు.

**మీనం :** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకోగలుగుతారు. శుభకార్యాల ప్రస్తావన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొల, హైదరాబాద్

# ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ధైర్యంగా ఓటు అడగగలరా!

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లోకి వెళ్లి తాను చేసిన మంచిని తెలిపి ఓటు వేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలోకి ఇక రాలేనని భయంతో ఆయన ప్రభుత్వంపైన, సీఎం జగన్‌పైన సవాళ్ళు చేస్తున్నారన్నారు. సోమవారం వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల కోసం ఏం చేసారని చంద్రబాబు ఓటు అడుగుతారని ప్రశ్నించారు. తాము 57నెలలుగా అందించిన సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయమని సీఎం జగన్ అడుగుతున్నారు. తాను మంచి చేయలేదన్పిస్తే నిర్ణయం ప్రజలకే వదిలేస్తున్నానని సీఎం జగన్ చెబుతున్నారన్నారు. సీఎం జగన్‌ను తిట్టడం తప్పిస్తే చంద్రబాబు ఏదైనా మాట్లాడుతున్నారా ? అని ప్రశ్నించారు. తన పాలనలో ఇది చేసానని చెప్పుకోలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నాడన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తాము అమలు చేసామన్నారు. చంద్రబాబు పాలన చెత్తపాలన అని పవన్ కల్యాణ్ స్వయంగా అన్నారు. మద్యం విషయంవలో దశలవారిగా చేస్తున్నామన్నారు. చంద్రబాబు సవాల్‌కి మేము సిద్దమే అన్నారు. మా తరపున ఎవరో ఒకరు చర్చకు వస్తారు, అంతకంటే ముందు పాలనలో ప్రజలకు ఏం మేలు చేసారో చెప్పాలన్నారు. జగన్ పాలనలో చెప్పి, చేయనవి ఎంటో చంద్రబాబు చెప్పాలి. కౌంట్‌డౌన్ మొదలైంది. ఇంకో 50 రోజుల్లో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. సీఎం జగన్ సంస్కారాన్ని చూసి చంద్రబాబు, నారాలోకేష్‌లు చాలా నేర్చుకోవాలన్నారు. జగన్ తన ప్రసంగాలల్లో రాజకీయపరిధి విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ మీటింగ్‌ల్లో సీఎం జగన్ పట్ల వాళ్ళు ఎంతదారుణంగా మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబుకు సవాల్‌చేసే అర్హత లేదన్నారు.

**చంద్రబాబు సవాల్‌పై చర్చకు మేము రేడీ:** ముఖ్యమంత్రి జగన్‌ను చర్చకు రావాలని ఏ అర్హత ఉందో ముందు చెప్పాలని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 14 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసి ఒక్కటంటే ఒక్క మంచి పనిచేయని చంద్రబాబుకు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసిన సీఎం జగన్‌కు సవాల్ విసరడమంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఆయనతో తాను చర్చకు సిద్ధమన్నారు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నానిసైతం మీడియా సమావేశంలో సీఎంజగన్ పేరు ఉచ్చరించే అర్హతలేద న్నారు. తాను చంద్రబాబుతో చర్చకు సిద్ధమన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటి ఫికేషన్ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమ వారం విచారణ జరిపింది. ఎస్‌జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్దులను అనుమతించడం నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు విన్పించారు. బీఎడ్ అభ్యర్దులను అనుమతించడం వల్ల 10లక్షల మంది డీఎడ్ అభ్యర్దులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సుప్రీం కోర్టు నిబం ధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నియామక ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. సుప్రీం తీర్పు దేశ వ్యాప్తంగా అమలు కావాలని కదా అని హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయంలో ప్రభుత్వం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకునే డీఎస్సీ నోటిఫికేషన్‌కు విధి, విధానాలను రూపొందించిందని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టు ధర్మాసనంకు తెలిపినట్లు తెలిపారు.



కుప్పంలో సోమవారం మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# పేద ప్రజలు చంద్రబాబు వెంటే..

## సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మార్చుతారు: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వెంటే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఆ పేద ప్రజలే సిఎం జగన్‌ను ప్రతిపక్షంలోకి మారు ్చతారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమీ లేదని సిఎం జగన్ పేర్కొన్నారని, కుప్పంనుంచే చంద్రబాబు చేసిన అభివృద్ధిని తాను చూపుతానని సవాల్ విసిరారు. వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి చేయక కుప్పంలో గ్రానైట్, ఇసుక కొల్లగొట్టారన్నారు. సిఎం జగన్ పాలనలో 12లక్షల కోట్ల అప్పులు పేరుకుపోయాయన్నారు. ఈరోజు సిఎం జగన్ కూర్చునే సచివాలయం గతంలో చంద్రబాబు పాలనలో నిర్మించిందేనని చంద్రబాబు కట్టిన నీడనుంచే పాలన సాగిస్తున్నారన్నారు. రాజ ధానికి 35వేల ఎకరాల భూములు ఇచ్చిన అమ రావతి రైతుల్ని హింసించారన్నారు. ఒక రాజధానికి దిక్కు లేకున్నా మూడు రాజధానుల జపం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో రాక ముందు ఏటా జాబ్ కేలండర్, 2.50లక్షల ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు అని చెప్పి నేడు మాటతప్పిమడమ తిప్పారన్నారు. అమ్మఒడి పథకం అందరు పిల్లలకీ ఇస్తామని చెప్పి నేడు ఆ పథకంలో సైతం కోత విధించారన్నారు. ఉపాధ్యాయుల్ని పోలీస్‌స్టేషన్లలో బైండోవర్ చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. 18వేల ఉపాధ్యాయుల పోస్టుల స్థానంలో ఎన్నికల వేళ కేవలం 6వేల పోస్టులకు మాత్రమే డిఎస్సీ ప్రకటించారనా న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 77మంది ఎమ్మెల్యేల స్థానాలు మార్చారని అయినా ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీని ఇంటికి పంపడం ఖాయమన్నారు. పేదలు, పెత్తందార్ల మధ్య పోటీ అనే సిఎం జగన్‌కు తొమ్మిది నగరాల్లో భవనాలు ఉన్నాయని ఆయన పేదవారా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నా లేకున్నా నారా కుటుంబం ప్రజాసేవలోనే ఉంటారన్నారు.

సమావేశంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మైనార్టీ నేతలు సర్దార్, అన్సర్, ఎవి రవి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తులకు గడువు పెంపు

### ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి



**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల ఇళ్ళ స్ధలాల ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియకు మరో వారం రోజుల గడువును పెంచుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఈ నెల 26వ తేది వరకు జర్నలిస్టులకు ఇళ్ళ స్ధలాల కేటాయింపుకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి సోమవారం మీడియాకు తెలిపారు. వివిధ కారణాలతో ఇళ్ళ స్ధలాలకు దరఖాస్తు చేసుకోని, అర్హులైన జర్నలిస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు పొడిగించామన్నారు. ఇప్పటికే 6 జనవరి వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని, నమోదు చేసుకున్నప్పటికి సబ్మిట్ కొట్టని వారికి ఆయా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థలో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్ధలాలు అందించేందుకు ఇప్పటికూ ప్రభుత్వం జీవో నెంబర్ 535ను జారీ చేసిందని గుర్తు చేసారు. సంబంధిత జీవోలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకొని అర్హులైన జర్నలిస్టులు ఇంక ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా ఉంటే డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.ఐపిఆర్.ఎపి.జీవోవి.ఇఎన్‌లో అప్లై చేసుకోవాలన్నారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్ అభివృద్ధిలో

# భాగస్వాములు కావడం గొప్ప అనుభూతి

### ఆనందోత్సాహాల మధ్య స్టేషన్ 158వ వార్షికోత్సవం, సీనియర్ సిటీజన్‌లకు సత్కారం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం గొప్ప మధురానుభూతి కలిగిస్తుందని పలువురు రైల్వే సీనియర్ కార్మికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైల్వే గుంతకల్లు స్టేషన్ 158వ మహోత్సవ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ డిఇఒ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే అభివృద్ధిలో గుంతకల్లు డివిజన్ ప్రధాన భూమికను పోషిస్తుందన్నారు. విజయవాడ-మర్మగోవా రైలు మార్గాన్ని 180-90 మధ్య కాలంలో అంతర్భాగంగా చేపట్టిన మీటర్ గేజ్ రైలు మార్గంలో గుంతకల్లు రైల్వే స్టేషన్‌ను 1886లో నాటి ది మద్రాసు సదరన్ మరాఠా రైల్వే (ఎంఎస్ఎంఆర్) కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గుంతకల్లు-బెంగుళూరు మధ్య మరో మీటర్ గేజ్ రైలు మార్గాన్ని మైసూరు సరిహద్దు రైల్వే కంపెనీ 1893లో రైలు మార్గాన్ని నిర్మించిందని తెలిపారు. గుంతకల్లు నుంచి నాడు రెండు మార్గాలుండగా, నేడు గుంతకల్లు నుంచి వివిధ ప్రాంతాలకు మొత్తం కలిపి ఐదు మార్గాలకు విస్తరించి వినియోగదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్టేషన్ మేనేజర్ జార్జ్ దానియల్ మాట్లాడుతూ.. తాను ఉప్పై ఆరు సంవత్సరాలుగా గుంతకల్లు స్టేషన్‌లో సేవలు అందించానని తెలిపారు. మజ్దూర్ యూనియన్ మహిళ విభాగం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుం గుంతకల్లులో ఉత్తర-దక్షిణ రైల్వే కాలనీలకు వారధిగా ఉ న్న పాదచారులకు వంతెన (ఎఫ్ఒబి)ని మూసివేయడం ద్వారా రైల్వే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారు సౌకర్యార్థం నార్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం తోపాటు, ఆయా ప్లాట్‌ఫాంలకు వెళ్లే ప్రయాణికులు, వినియోగదారులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, వినియోగదారుల సౌకర్యార్థం నర్త్ కాలనీ వైపు అదనంగా బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, ఆయా ప్లాట్ ఫాంలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రస్తుతం మూసి వేసిన మార్గాలను తెరిచి ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ సబార్డినేట్స్ ఎస్ఎస్ఎండి హుస్సేన్ (సిసిఐ), సాయిశేఖర్ (మెయిల్ ఎక్స్‌ప్రెస్ గార్డు), సత్యనారాయణ ( డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్) తదితరులను సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. సమావేశంలో సీనియర్ డిసిఎం కార్యాలయం చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ రాజేంద్ర, చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ జీఎం బాషా, స్టేషన్ మేనేజర్ ఎంఎల్.మీనా, సిఆర్ఐ పాల్ నాయక్, సయ్యద్‌ఖాదర్ వలీ ప్రసంగించగా, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



గుంతకల్లు రైల్వే స్టేషన్ 158వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వేకు సేవలందించిన సీనియర్లను సన్మానిస్తున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్

# వేదోక్తంగా శాంతికల్యాణం

## దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ

### బంగారు మట్టుగిన్నె కానుక





దుర్గమ్మకు బంగారు మెట్టుగిన్నె సమర్పించిన దాతలు, దర్శనానంతరం రాజగోపురం వద్ద మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేదోక్తంగా శాంతికళ్యాణాన్ని అర్చకులు సోమవారం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదం వితరణ చేశారు.

**-దుర్గమ్మకు బంగారు మట్టుగిన్నె కానుక:** దుర్గమ్మకు సోమవారం రావులపాలెంకు చెందిన లూమిరైజ్ ప్రై లిమిటెడ్‌సంస్థ వారు 113 గ్రాముల బరువైన మెట్టుగిన్నెను కానుకగా అందజేశారు. అలాగే 6 గ్రాముల బరువైన నవరత్నాలున్న సత్తును కూడా కానుకగా అందించారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన వెలగలేటి వెంకట ఆది లక్ష్మి, వారికుటుంబ సభ్యులు కలిపి రు.1,01,116ల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఆ దాతలకు దుర్గమ్మ దర్శనం కలిగించిన తరువారత ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ:** దుర్గమ్మను సోమవారం ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి ఆయనకు ప్రసాదం శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# నేడు తిరుపతి ఐఐటిని జాతికి అంకితమివ్వనున్న ప్రధాని



ఏర్పేడులో ఉన్న ఐఐటి భవనాల దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిని నేడు భారత ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితమివ్వనున్నట్లు ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించి జాతికి అంకితమివ్వటానికి నిర్ణయించారు. ఈ మేరకు డైరెక్టర్‌సత్యనారాయణ మాట్లాడుతూ భారత దేశంలోనే నెంబర్ 1 ఐఐటిగా తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. పుణ్యక్షేత్రం తిరుపతి పేరుతో 2016లో అప్పటి మంత్రి శృతి ఈరాని, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి గోపాలకృష్ణారెడ్డి సారద్యంలో శంకుస్థాపన చేసారు. నాలుగేళ్ళపాటు ప్రైవేటు పంచన నిర్వహించిన ఐఐటిని తరువాత సొంత భవనాలకు మారారు.

**ఐఐటికి 540 ఎకరాల స్థలం కేటాయింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూ రంలోని ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక మంత్రి గోపాల కృష్ణారెడ్డితో చర్చించి ఐఐటికి 540 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. నిర్మాణానికి రూ. 850కోట్లు నిధులు మంజూరు చేసారు. ఇక్కడ విద్యాలయంతో పాటు విద్యార్థులకు హాస్టల్ సదుపాయంతో పాటు చక్కటి గ్రంథాలయం, గ్రౌండ్ ఏర్పాటు చేసారు. ఇక్కడి డైరెక్టర్ సత్యనారాయణ విద్యార్థులకు సదుపాయాలతో పాటు విద్యాప్రమాణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2019 నుంచి తరగతులను ఏర్పేడు వద్ద ఉన్న సొంత భవనాల్లో దశల వారిగా భవన నిర్మాణాలు పూర్తి చేసారు.

**నేడు జాతికి అంకితం:** ఈ విద్యాసంస్థను ప్రధాని జాతికి అంకితమిచ్చే కార్యక్రమాలను ఐఐటి ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. అంతేకాక కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 10.45కు అతిధులకు స్వాగతం, 11.05కు సత్కారం, అలాగే కళాశాలకు సంబందించిన అంశాలకు సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఉపన్యాసం, 11.30గంటలకు తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ప్రసంగం, 11.35కి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంగం, 11.45కి ప్రధాని వర్చువల్ విధానంలో విద్యా ర్థుల నుద్దేశించి సందేశాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి నెట్టెం రఘురామ్

# సామాజిక ద్రోహి సిఎం జగన్

## ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం అనే పదాన్ని పలికేందుకు కూడా అర్హత లేని వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజి ద్రోహిగా ప్రజల గుర్తింపు పొందిన ఘనుడని, ఇప్పటి వరకు చేసిన తప్పులకు తల్లకిందులుగా తపస్సు చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు బుద్ధి చెప్పటం తప్పదని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు జనం కసితో ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని అన్నారు. బూటకపు ప్రసంగాలు పక్కనపెట్టి దమ్ముంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్‌చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాడేపల్లిలోని తన ఇంట్లో నీవు, నీ భార్య కూర్చుని రోజూ ఎన్ని డబ్బులొచ్చాయి అని లెక్కపెట్టుకోవటం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఓటమి భయంపట్టుకోవటంతో 77 మందిని జగన్ మడతపెట్టాడన్నారు. మిగిలిన వారిని ఎన్నికల్లో మడత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పది రూపాయలిచ్చి వంద రూపాయలు దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పటం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ఏఊరుకెళ్ళినా ఐదేండ్ల విధ్వంసం కన్పిస్తుందన్నారు. అధికార దుర్వినియోగానికి ప్రత్యక్ష తార్కాణం జగన్ పరిపాలన అన్నారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ అన్ని వర్గాలను మోసంచేసి సామాజిక ద్రోహిగా ముద్రవేసుకున్నారన్నారు. రాయలసీమలో 52 నియోజకవర్గాలలో ప్రయాణీకులను ఇబ్బంది పెట్టి ఆర్‌టిసి, స్కూలు బస్సులు లాక్కొని జనాన్ని బలవంతంగా సభకు తరలించుకు పోయిన వారిని ఏమని సంభోదించాలని ప్రశ్నించారు. సభ నిజంగా విజయవంతం అయివుంటే రౌడీగ్యాంగ్ మీడియాపై ఎందుకు దాడికి తెగబడ్డారన్నారు. టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ఎస్‌టి, ఎస్‌సి, బిసి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించారని ఆరోపించారు. చంద్రబాబు పేరు చెపితే అభివృద్ధి సంక్షేమం గుర్తుకు వస్తాయని, అదే జగన్ పేరు ప్రస్తావిస్తే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడే బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు, గొడ్డలి వేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రర్ క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకు వస్తాయన్నారు. కాగా సమావేశంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జిల్లా బిసి మహిళానేత, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సిమ్మసర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు సిద్ధం సభ విజయవంతం

## సీమలో జన సముద్రం: ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ప్రజా సభగా రాప్తాడు సిద్ధం సభ నిలిచిందని రాజ్యసభ భ్యులు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటనను విడుదల చేశారు సీఎం జగన్మోహన్‌రెడ్డి బయటకు వస్తే జన ప్రభంజనమేనని ప్రజలకు మరోసారి చాటి చెప్పారని అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి లక్షలాది మంది జనం బ్రహ్మరథం పట్టి సభను విజయవంతం చేశారని చెప్పారు. 250 ఎకరాల ప్రాంగణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జనసందోహం ఈ సభకు వచ్చారని తెలిపారు.

**విజయసాయిరెడ్డికి రాష్ట్ర పతి అభినందనలు:** సంసద్ మహా రత్న అవార్డును పొందిన రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయి ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపిన ఫోటో ను ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పార్లమెంటులో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఛైర్మన్ గా ఆయనకు సంసద్ మహా రత్న ఆవార్డు లభించిన విషయం తెలిసిందే ఈసంసద్ రత్న అవార్డులను పొందిన పార్లమెంటు సభ్యులును రాష్ట్రపతి అభినందనలు తెలియజేశారు.



# 10రోజుల లోపల వరదరాజస్వామి ఆలయ పనులు ప్రారంభించాలి!

## పనుల్లో జాప్యం సహించేది లేదు: ఇఓ నాగేశ్వరరావు



వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి సంబంధించి జాప్యాన్ని సహించేది లేదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఇఓ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పలు దేవాలయాలలో జరిగిన పనులకు సంబంధించి ఆకస్మికంగా పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణాన్ని రూ.7 కోట్లతో చేపట్టారు. అయితే పనుల నిర్వహణలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఈ మేరకు ఆలయ పనుల నిర్వహణ, ప్లాన్‌ను గురించి పరిశీలించారు. ఇక్కడ కాంట్రాక్టర్‌కు కుప్పం నుంచి రాయి రావటంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌తో చర్చించారు. ఆధ్మాత్మికతకు నిదర్శనంగా ఉన్న ఆలయాల నిర్మాణంలో పనులను ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశానికి సంబందించి ఇఇ మురళీధరం, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు వివరించారు. పలుమార్లు కాంట్రాక్టర్‌ను పిలిచి పనులు త్వరగా చేయాలని ఆదేశించినట్లు వివరించారు. దాంతో ఇఓ వెంటనే చరవాణిలో కాంట్రాక్టర్‌తో చర్చిస్తూ నిధులు అందుబాటులో ఉండి కూడా ఎందుకు పనులు చేయటం లేదని ప్రశ్నించారు. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్నఆలయాలను పరిశీలిస్తున్నారు. బొక్క సం పాళెంలోని శివాలయంలో అక్కడి వాతావరణ పరిస్థితి అలాగే అభివృద్ధికి సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడుతూ భక్తులకు ఎం సదుపాయాలు కల్పించాలని ప్రశ్నించారు.

**శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి బాధ్యతలు అప్పగింత:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో శివయ్య పండగగా శివరాత్రిని నిర్వహిస్తారని ఈ ఏడాది గతంలో కన్నా భిన్నంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటు న్నట్లు ఇఓ నాగేశ్వరరావు వివరించారు. ఏ ఉత్స వానికి ఆ ఉత్సవం నిర్వహణకు ఆలయ ఉద్యో గులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కైలాసగిరి ప్రదక్షిణకు సంబంధించి బాధ్యతలను డెప్యూటీ ఇఓ, ఎఇఓలకు బాధ్యతలు అప్పగిం చామన్నారు. ఉత్సవాలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహించుటకు అలంకారాలను ఎప్పటికప్పుడు సకాలంలో నిర్వహించుటకు అర్చకులకు బాధ్యతలు అప్పగించామన్నారు. కళ్యాణోత్సవం, వేద సభకు బాధ్యతలను అప్పగించినట్లు ఇఓ నాగేశ్వరరావు వివరించారు.

# జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ఘనస్వాగతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నం నుంచి రాజమండ్రి ఎయిర్పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో సోమవారం రాత్రి 7.40 నిమిషాలకు చేరుకున్నారు. రాజమండ్రి ఎయి ర్ పోర్టులో జనసేన నాయకులు, సైనికులు పెద్ద సంఖ్యలో చేరుకుని జనసేనాని పవన్‌కు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిలు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజానగరం జనసేన ఇంచార్జి బత్తుల బల రామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై.శ్రీను తదితరులు పవన్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

వార్త

డబ్బుపోతే కొద్దిగా పోగొట్టుకున్నట్లు,
కాలం, సమయం కోల్పోతే పూర్తిగా
పోగొట్టుకున్నట్లు.
-టిమిలే

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలను ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు టెన్షన్ ప్రారంభమైంది. ఈ ఏడాది అయినా పరీక్షలు పకడ్బందీగా, పటిష్టమైన ఏర్పాట్లతో నిర్వహించగలరా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్షల నిర్వహణ ఎందుకోఏమో కానీ లీక్‌లు, కాపీయింగ్, చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలో కూడా విఫలమౌతున్నరనే విమర్శలను తోసిపుచ్చలేం. తప్పులేని ప్రశ్నపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడం, న్యాయస్థానాలకు ఎక్కడం అందరికి తెలిసిందే. పదోతరగతి నుండి మొదలుపెడితె ఎంసెట్, ఇలా ఒక పరీక్షలు ఏమిటి చివరకు ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు. కీలకమైన ఎంసెట్ పరీక్షల ప్రశ్నపత్రాలు గత రెండు దశాబ్దాలుగా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అధికారుల అసమర్థత ఊహించుకోవచ్చు. ఏ పార్టీ అధికారంలోఉన్నా పరీక్షల నిర్వహణ అంతా సంబంధిత అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతుంది. అందుకే ఈ ఏడాది పరిస్థితి ఎలా ఉంటుందోనని ముఖ్యంగా విద్యార్థుల తల్లితండ్రులుఆందోళన చెందడం సహజమే. ఎలాంటి తప్పులు లేకుండాప్రశ్నపత్రాలు రూపొందించి, పటిష్ట నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పాలకులు పాతపాటే పాడుతున్నా గత అనుభవాల దృష్ట్యా విద్యార్థుల్లో నమ్మకం కలగడం లేదు. ఒక పక్క తప్పులు, మరొకపక్క లీకులు ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడుతున్నది. ప్రశ్నపత్రాలు లీక్ అయిన విషయం కొన్నిసందర్భాల్లో బయటపడుతున్నది. ఇలా బయటపడినప్పుడు విధిలేని పరిస్థితుల్లో వాయిదా వేయడం, లేదంటే జరిగినపరీక్షలు రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మళ్లీ రెండోసారి పరీక్షలు పెడితే ఆ విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో వూహించుకోవచ్చు. పరీక్షలు రాయడం అంటే విద్యార్థులకు ఒక యజ్ఞం లాంటిదే. ఏడాదిపాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలురాసి హమ్మయ్య అనుకొని బంధుమిత్రులతో సరదాగా గడుపుతున్న వారికి మళ్లీవచ్చి రాసిన పరీక్షలే మళ్లీరాయమంటే వారి మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో రాసిన పరీక్షలే ఎన్నో మళ్లీమళ్లీ రాసిన సంఘటనలున్నాయి. ఇక ప్రశ్నపత్రాలు లీక్ అయ్యి బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్థం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే ఏడాది పొడువునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. పాలకులు ఇప్పటికైనా పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరముంది. అసలు ఇవి ఏ దశలో లీక్ అవుతున్నాయి? దీనికి బాధ్యులు ఎవరు? ప్రశ్నపత్రాలు తయారు చేసే వారా? వాటిని పరిశీలించి సరిచేసి సక్రమంగా ఉన్నాయాలేదా అని నిర్ధారించే వారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రెస్ యజమానులా? లేక రెట్టింపు మొత్తంలో ప్రభుత్వంనుండి డబ్బు తీసుకొంటున్న, రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్లా? లేక పరీక్షాకేంద్రాలకు చేరినతరువాత నిర్వహిస్తున్న అధికారులా? తదితర అంశాలన్నీ పరిశీలించాల్సిన అవసరం ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలు రూపొందించిన ప్రొఫెసర్‌లీక్‌కు బాధ్యుడుకాగా మరొకసారిఎంసెట్ పరీక్షాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని కారకుడైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. ముద్రణ కాంట్రాక్టు విషయంలో తనకు సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు డబ్బులు అందించాడో కూడా అప్పట్లో దర్యాప్తు అధికారులు కూపి లాగ గలిగారు. ఆ తరువాత కూడా లీకులు ఏమాత్రం ఆగలేదు. బాధ్యులైన అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకొన్న దాఖలాలు లేవనే చెప్పచ్చు. వారు ఎలాంటిఇబ్బందులు లేకుండా హాయిగా ఉండగల్గుతున్నారు. గతఏడాది తెలంగాణా పబ్లిక్‌సర్వీసు కమీషన్ లో జరిగిన ప్రశ్నపత్రాల వ్యాపారం పరాకాష్టగాచెప్పచ్చు. తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో పరిశీలిస్తే అర్థమవుతుంది. చదువులతల్లి సరస్వతీ దేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరుకోవడంతో, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల గూర్చిఆలోచిస్తే హృదయం ద్రవించకమానదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానమార్జించి పరిశోధనలతో మేధా సంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని రెసిడెన్షియల్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చిస్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం ప్రభుత్వమేవారికి కల్పించినట్లుగా పరిస్థితులు చెబుతున్నాయి. వారిలో కూడా కొందరుఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు కూడాఉన్నారు. కానీ తమకళ్లముందే వెలిసిన కోచింగ్ సెంటర్లు అతి స్వల్పకాలంలోనే కోట్లకు పడగెత్త డం చూసిన వారికి ఆ 'ఉన్నతి' తాము కూడా సాధించా లనే ఆశ పెరగడం సహజం. ఆ ఆశే దురాశగా రూపాం తరం చెందినట్లు అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించడానికి ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాదిరూపాయలు జీతంతీసుకుంటూ బాధ్యతవహిస్తున్న సంబంధిత అధికారులను నిలదీయాలి. వారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటే తప్ప మళ్లీమళ్లీ ఇవి పునరావృతం కావు.

ఏ రాయిని విసిరాం అని కాదు
చూడాల్సింది. యుద్ధానికి అది
తనవంతు సాయం చేసిందా లేదా
అనేది చూడాలి.



విండర్స్

దేశభక్తులెప్పుడూ దేశం కోసం
తాము మరణిస్తామంటారు.
కాని ఎవరినైనా చంపుతామని
మాత్రం అనరు.



బర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## రైల్వే రిజర్వేషన్ టికెట్ల్ వలన ఇబ్బందులు

**గతవారం** రైల్వే రిజర్వేషన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు తాము రిజర్వేషన్ చేసుకున్న స్టేషన్ నుంచి మాత్రమే తమకు కేటాయించిన సీట్లను 10 నిమిషాల్లో ఆక్రమించుకోవాలని నిబంధన మైట్రోనగరాల్లో నివసిస్తున్న వారికి చాలా కష్టంగా మారింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబాయి, న్యూఢిల్లీ, కోల్‌కతా లాంటి నగరాల్లో రైల్వేస్టేషన్‌నుంచిదూరప్రాంతాల్లో నివసించేవారు ట్రాఫిక్ వలనసకాలంలో ఎన్నుకున్న స్టేషన్‌కుచేరలేరు. వృద్ధులు, దివ్యాంగులు, పసిపిల్లలతో స్టేషన్‌చేరుకొని బోగీలు చూసుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పని. పెద్ద నగరాల్లో దగ్గర్లోని స్టేషన్‌లో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు బోర్డింగ్ పాయింట్ నుంచి కాక 20కిలోమీటర్ల దూరంలో ఉన్నస్టేషన్లో ఎక్కే అవకాశం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## అవినీతి అధికారులపై చర్యలు

**రాష్ట్రంలో** మళ్లీ అవినీతి అధికారుల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. డబ్బులు ఇవ్వనిదే ఏ పని అయ్యేలా లేదు. తాజాగా శామీర్‌పేట తహశీల్దార్ సుమారు ముప్పయి లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డ ఉదంతం మరవక ముందే నల్గొండ కేంద్ర ప్రభుత్వం దవాఖానా సూపరింటెండెంట్ పది లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు దొరకడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కొత్త ప్రభుత్వం అధికారులు అవినీతికి పాల్పడే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. గ్రామాలు, పట్టణాల్లో అవినీతికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఇదే మానవ ధర్మం

**ఒక మతాన్ని** ఎక్కువగాను మరోమతాన్నితక్కువగా చూడకూడదు. అన్ని మతాల్ని సమానంగా చూడాలి. ఎవరి మతాల్ని వారు గౌరవించుకుంటూ ఇతర కులాల్ని కూడా గౌరవించాలి. సర్వమానవ సమానత్వాన్నిపాటించాలి. అంతేకాని మతం పేరుతో ప్రజలను విడగొట్టడం, సమాజంలో హింసను రగల్చడం, జననష్టానికి కారకులవడం సరికాదు. అపకారికి కూడా ఉపకారం చేయాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## రాజకీయాల్లోకి యువత రావాలి

**ప్రస్తుతం** దేశవ్యాప్తంగా ఎన్నికల హడావిడి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలోలోక్‌సభ ఎన్నికలతోపాటు వెంటనే స్థానికసంస్థల ఎన్నికలు పురపాలక సంఘాల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమ బలాలను ప్రదర్శించేందుకు దీటైన అభ్యర్థులను బరిలోకి దింపనున్నారు. కాని కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే సామాన్య యువతకు అవకాశం ఇచ్చే దాఖలాలు ఏ పార్టీలోనూ కనపడడం లేదు. ప్రస్తుతం మాజీ నేతల వారసులు లేదా బంధువర్గమే ఆయా పదవులకు అర్హులుగా అవకాశాలు కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ఆసక్తి ఉన్నప్పటికి అవకాశాలు లేక ధన ప్రవాహం తట్టుకోలేక ఆ వైపు మొగ్గుచూపడం లేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం కోల్పోవడానికి కారణం కావచ్చు. కావున రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఇంకా ఇతర ఎన్నికల్లో కొత్త వారికి ముఖ్యంగా యువతకు అవకాశం కల్పించడానికి అన్ని పార్టీలుకృషిచేసి పాలనలో భాగస్వాములుగాఉండేలా చూడాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

## ఎన్నికల కోసమే

**బిజెపి** పాలకులు హడావిడిగా శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట చేశారు. ఆ వెంటనే ఒకేసారి నలుగురు ప్రముఖులకి భారత రత్న ఇచ్చారు. ఇవికాక కొన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఇవన్నీ చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలనుబలహీనపరిచే ప్రయత్నాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ప్రజలు వారికి ఓటు ఆయుధంతో సమాధానం చెప్పాలి.

-మిథునం, హైదరాబాద

## నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాది మంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలుచోట్ల అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నా, పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. లక్షలు వ్యయం చేసి, కొనుగోలు చేసినా, పరికరాలనుఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యం నెరవేరడానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ సంక్షోభంలో నలుగుతున్న బడుగులు

గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధానఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరిక నిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది.



డాక్టర్ కత్తి పద్మారావు

భారత రాజకీయాల్లో నేడు అనూహ్యమైన మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమి నుండి బీహార్ సిఎం నితీష్‌కుమార్ వైదొలగి, ఎన్డీయే కూటమిలో చేరడం నేటి రాజకీయాల్లో పెద్ద కుదుపుగా చెప్పవచ్చు. ముఖ్యంగా నితీష్ కుమార్ ఎన్డీయే రూపకల్పనకు కృషి చేసిన వారిలో ముఖ్యుడు. బిసి కుల గణన కూడా ఆయనే ప్రతిపాదించాడు. ఇది ఇప్పుడు భారతదేశం అన్ని రాష్ట్రాల్లో అమలు జరిపే ప్రయత్నంలో ఉంది. మండల్ కమిషన్‌ను ఎదిరించడం ద్వారా ఏర్పడిన బిజెపితో కూటమిలోకి 'బీహార్' ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వెళ్లడం, ఆయన రాజకీయ అవకాశ వాదానికి ఒక పెద్ద ఉదాహరణగా నిలిచిపోతుంది. నిజానికి మోడీగారు మళ్లీ రాజ్యానికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బిసిలను రిజర్వేషన్ తొలగిస్తారనేది ఒక ముఖ్యమైన డిమాండ్‌గా ముందుకొస్తుంది. ఆస్తిహక్కు, భూమి హక్కు సంపద మీద హక్కు, కలిగినటువంటి అగ్రవర్ణాలు, సామాజికంగా, ఆర్థికంగా అణచివేయబడిన దళిత, ఆదివాసి బహుజనుల, హక్కులను కాలరాస్తున్నారన్నది నిష్ఠూరసత్యం. అంతేకాదు ఆర్థిక రాజకీయ అంశాలే పునాదికి సంబంధించినవని కులం ఉపరితలం అంశం అని భావించిన కమ్యూనిస్టులు కూడా భారతీయ సమాజాన్ని గురించి పునరాలలోచించడం ప్రారంభించారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటం నుండే కులనిర్మాలన సాధ్యమని గమనిస్తున్నారు. బడుగు వర్గాల సాంఘిక పోరాటంలో చిత్తశుద్ధితో కొందరు భాగస్వామ్యం కాగలుగుతున్నారు. కులవ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించవలసింది కుల అణచివేతకు గురైన దళితులే అనే అంశాన్ని కూడా వారు గుర్తించడానికి ఇంకా కొంత సమయం పట్టవచ్చు. ఎందుకంటే దళిత బలహీన వర్గాల పోరాటాలను కమ్యూనిస్టులు కుల పోరాటాలుగా కొట్టిపారవేశారు. అవి కులాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సాంఘిక ఉద్యమాలుగా గుర్తించలేకపోయారు. కులాధిపత్యానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం కుల నిర్మూలనకు దారి తీస్తుందని వారు అవగాహన చేసుకోలేదు. అందుకే చాలాకాలం దళిత ఉద్యమాలను వారు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇకపోతే మోడీ పాలనలో బిసిలు, దళితులు, ఆదివాసీ, తమ వృత్తులను కోల్పోయి రోడ్డునపడుతున్నారు. భారత్‌లో చివరి జనగణన 2011లో జరిగింది. తదుపరి జనగణను 2024-25లో చేపడతామనిప్రభుత్వం ప్రకటించింది. అంటే 2011 తరువాత పేదరికంపై ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవు. అసమగ్ర సమాచారం ఆధారంగానే రకరకాల లెక్కలు వెలువరిస్తున్నాయి. పూర్తిస్థాయిలో మళ్లీ జనగణన జరిపితే ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులు వెల్లడవుతాయి. 2017-18లో జాతీయ నమూనా సర్వే సంస్థ జరిపిన వినియోగ వ్యయ సర్వే ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. దాంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా తగ్గిందా అనేది తేలడం లేదు. అరకొర సమాచారం ఆధారంగా పేదరికం తగ్గిందని నిర్ధారించలేమని దారిద్ర్య నిర్మూలనకు పటిష్ట పథకాలను రూపొందించలేమని 2018లో ఆర్థికశాస్త్ర నోబుల్ సాధించిన అభిజిత్ బెనర్జీ, ఎస్తర్ డఫ్లో విశ్లేషించారు. రోజువారీ సంపాదన కనీసం రూ.180అయినా లేని వారిని పేదలుగా పరిగణిస్తున్నారు. భారత్‌లో ఇంతకాన్న ఎక్కువ సంపాదన ఉన్నవారి సంఖ్య పెరిగిందని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ తెలిపింది. దేశ జనాభాలో కేవలం ఐదుశాతం ప్రజల వద్ద 60శాతంపైగా దేశ సంపద పోగుపడిందని ఆక్స్‌ఫామ్



ఇండియా నివేదిక వెల్లడించింది. దిగువశ్రేణిలోని 50 శాతం భారతీయుల వద్ద కేవలం మూడుశాతం సంపదే ఉంది. 2022లో పదివేల డాలర్ల కన్నా ఎక్కువ వార్షికాదాయం ఉన్న భారతీయుల సంఖ్య కేవలం ఆరు కోట్లేనని గోల్డ్‌మాన్ శాక్స్ సంస్థ వెల్లడించింది. 72కోట్ల మంది కేవలం 1500 డాలర్ల వార్షికాదాయంతోనే సరిపెట్టుకోవాల్సివస్తుంది. ఆదాయాలో ఉంటున్న తీవ్ర వ్యత్యాసాలు భారతదేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిని దారుణంగా దెబ్బతీస్తాయి. యాభై శాతం ప్రజల దగ్గర మూడుశాతం ధనముంది అంటే ఎంత పేదరికంలో ప్రజలున్నారో మనకర్థమవుతుంది. భారతదేశంలో 81 కోట్ల మందికి 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద' ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నారంటే భూమి లేని పేదలు, ఉపాధిలేని పేదలు, ఇంకా దుర్భర దారిద్ర్యంలో ఉన్నారని అర్థమవుతుంది. 2020-21 కొవిడ్ కాలానికి ఈపథకం కోసంబడ్జెట్‌లో సుమారు రూ. 1,11,170 కోట్లు కేటాయించారు. 2023-24 యేడాదికి విదిల్చింది మాత్రం రూ.60వేల కోట్లు. ఉపాధి పనులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొంటే ఈ నిధులు ఏమాత్రం సరిపోవని అర్థమవుతోంది. పైగా 2022-23లో చెల్లించాల్సిన బకాయిలు పోను ఇందులో మిగిలేది చాలా తక్కువ. కాబట్టి ప్రభుత్వం వాస్తవిక అవసరాలను, వ్యయాన్ని, దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెట్‌లోనైనా ఉపాధిహామీ కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. చాలా చోట్ల ఉపాధి కూలీలకు సరైన సమయానికి వేతనాలు చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం పనిచేసిన తర్వాత 15రోజుల్లో కూలీలకు వేతనాలు చెల్లించాలి. లేకపోతే దాన్ని జాప్యంగా పరిగణిస్తారు. 2022-23 నవంబర్ 17వరకు వేతనాల చెల్లింపులో అత్యధిక జాప్యం తెలంగాణలో చోటు చేసుకొంది. ఛత్తీస్‌గఢ్ 23.3 శాతంస్థానంలో నిలిచింది. పది రాష్ట్రాల్లో మాత్రం ఈ జాప్యం సుమారు ఒకశాతానికి పరిమితమైనది. వాటిలో తమిళనాడు మొదటిస్థానంలో నిలిచింది. జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఒడిశా, యూపి, త్రిపుర, గుజరాత్, కేరళ, అసాం, ఆ తరువాతి స్థానాలను ఆక్రమించాయి. దేశవ్యాప్తంగా చూస్తే 2022 నవంబర్ నాటికి ఉపాధిహామీ వేతనాల్లో సగటున 4.77శాతం జాప్యం చోటుచేసుకుంది. అయినప్పటికీ అది అంతకు ముందు కాలంతోపోలిస్తే చాలా మెరుగనే చెప్పాలి. 2014-15లోనైతే ఉపాధిహామీ వేతనాల్లో ఏకంగా 71.6శాతం, 201-16లో 63.1శాతం ఆలస్యమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2022లో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జీతాల చెల్లింపు, కొత్త నియామకాల విషయంలో సాంకేతిక సమస్యలు వెంటాడాయి. సాఫ్ట్‌వేర్ మార్పుతో విజయనగరం, పార్వతీపురం, మన్యం జిల్లాల్లో ఈ పరిస్థితి తీవ్రస్థాయిలో కనిపించింది. పథకం కొత్తలో పలు అవకతవకలు, అవినీతి వెలుగు చూశాయి. దీని కింద ఏళ్లతరబడి పని దొరకని కుటుంబాలెన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా గత 21 నెలల్లో 7.6 కోట్ల మందిని అనర్హులుగా గుర్తించి ఉపాధి కూలీల జాబితా నుంచి తొలగించినట్లు చెబుతున్నారు. గ్రామీణ పేదల కడుపులు నింపుతూనే నాణ్యమైన సామాజిక ఆస్తుల సృష్టికి బాటలు పరవాలన్నదే ఉపాధిహామీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాపనుల కార్యక్రమంగా ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద కూలీలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ఉపాధి దొరకడం వల్ల కొందరు కూలీలు తమ పిల్లలను బడికి పంపే అవకాశం లభిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడు వస్తుసేవలకు డిమాండ్ ఎగబాకుతుంది. తద్వారా వాటిఉత్పత్తి కార్యకలాపాలు పుంజుకుంటాయి. దాంతో మరికొందరికి ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఇది ఒక కాలచక్రంగా కొనసాగి, కొన్నాళ్లకు దేశంలో పేదరికనిర్మూలన సాధ్యపడుతుంది. అందుకే ఉపాధి హామీకి గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం అని పేరువచ్చింది. ఇకపోతే దక్షిణ భారతదేశంలో రైతుల జీవన సంక్షోభం మిన్నుముట్టుతుంది. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభంఉంది. నేడు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, ఆర్థిక దోపిడీకి గురవుతున్న ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, బహుజనులు అందరూ కలిసి రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం పోరాడాల్సిన చారిత్రక సందర్భం ఆసన్నమైంది.

# పేదరిక నిర్మూలన అంకెల గారడీయేనా?

ఐ.పి.రావు

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని, త్వరలో 3వ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరంచెందుతుంది అనితెలుపుతూ త్వరలో మూడోసారి అధికారం చేపట్టేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన బిజెపి జాతీయ సమావేశాల్లో ప్రధాని 25కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశాం అని తెలిపారు. ఇది వాస్తవమేనా? అటువంటి సందర్భాల్లో మరెన్నో ఉచిత, సంక్షేమ పథకాలు ఎందుకు పెంచుతున్నారో ఏలుతున్నవారే తెలపాలి. దేశంలో రైతులు ఉద్యమాలతో దేశ రాజధాని దద్దరిల్లుతుంది. మరోవైపు ఉద్యోగ, కార్మికులు, నిరసనలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, హద్దుఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఉపాధి లేక అనేక మంది విదేశీబాట పడుతున్నారు. యువత, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు వలసలు వెళుతున్నారు. దేశంలో కుల, మత జాతి, లింగ వివక్షతలు పెరుగుతుంది. గత పదినెలలుగా మణిపూర్‌లో అల్లర్లు తాజా ఉదాహరణ. బడ్జెట్లో ఉత్తరాది, రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అనేక మంది గళమెత్తుతున్నారు. ఒక మతాన్నే భుజాన వేసుకుని వెళుతున్న పరిస్థితి. తినే తిండి, కట్టుకునే దస్తులు మీద ఆంక్షలు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్నారని తరచూ న్యాయస్థానాల్లో వాజ్యయాలు, మహిళలు బాలికలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్లలో చాలామంది బిజెపియేతర రాష్ట్రాల్లో, ఆయా రాష్ట్రాలను ఇబ్బందిపెడుతున్నారు. తాజాగా కేరళ, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలు నిరసనలు. ఇక వివిధ విశ్వవిద్యాలయాల్లో గవర్నర్లు ఛాన్సలర్‌గా విచిత్ర ధోరణులు పురికొల్ప డం దీంతో విద్యార్థులు నిరసనలు, దేశ సంపద కొందరి చేతుల్లో పెట్టే విధానాలు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రా మిక వేత్తలకు పెద్దపీట వేయడంపై ప్రజలు గరంగరంగా ఉం టున్నారు. పేదలకు దూరంగా విద్యావైద్య సేవలు, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, దేశం అభివృద్ధి చెందుతున్నది అని తెలుపుతున్నారు. వాస్తవానికి ప్రజలకు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కనీస వేతనాలు అందటం లేదు. పోషకాహారం లోపంతో బాధపడుతున్నవారి సంఖ్య మరింత పెరిగింది. నైపుణ్యాలు లేమితో యువత బాధపడుతున్నారు. రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అనుకున్నంత స్థాయిలో రాణించడం లేదు. కనీస మద్దతుధర చట్టరూపం ధరించ లేదు. కౌలు రైతులకు భరోసా లేదు. దేశీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు మన దేశానికి ఇస్తున్న అనేక అంశాల్లో ర్యాంకులు దాదాపు అధ్వానంగా ఉంటున్నాయి. అయినప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్నది అని చెబుతూ, విగ్రహాలు ఏర్పాటు చేస్తూ ఇదే అభివృద్ధి అని నమ్మపలుకు తూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఇకనైనా పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి. విద్య, వైద్యరంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కలిసి కృషి చేయాలి. కార్మిక కర్షకలోకం మేలు కోరే పార్టీలకు అండదండలు అందించాలి. అంకెల గారడీ చూసి మోసపోరాదు. కార్పొరేటీకరణ కాషా యీకరణ వ్యాపారీకరణకు వ్యతిరేకంగా నిలబడాలి. రాబోయే ఐదుసం వత్సరాలు కీలకం అంటూ ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తరచూ ప్రతి సందర్భంలోనూ మాట్లాడుతూ, మరొకసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రస్తావన చేస్తున్నారు. ఇక్కడే ప్రజలు, ఓటర్లు జాగరూకతతో మెలగాలి. అందుకే కాళోజీ నారాయణరావు ఓటు వేసే ముందు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు, ఏ పాటివాడో చూడు, ఎన్నికంటే వెలగ బెట్టడం కాదు. ఇప్పటివరకూ ఏం చేసాడో చూడు. పెట్టుకునే టోపీ కాదు, మనకు పెట్టిన టోపీ చూడు. అని తెలిపారు. నిజమేకదా. వాస్తవాన్ని గుర్తించి ఓటు ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.

# అవయవ దానంపై అవగాహన పెంచండి

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మనిషి చనిపోయిన తర్వాత మన భౌతిక శరీరానికి వీలున్నంత త్వరగా అంత్యక్రియలు చేయాలి. లేకపోతే బ్యాక్టీరియా వ్యాప్తి జరుగుతుంది. ఆ భౌతిక శరీర పరిసరాలలో ఉన్నవారికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. మరణం తరువాత అప్పటి వరకు పిలువబడిన అతను, ఆమె, సర్, మేడం మొదలైన పదాలు స్థానంలో ఆ బాడీని తీసేయండి, ఆ శవసంస్కారం ఎప్పుడు అంటూ ఉంటారు. కనుక మరణానంతరం మన భౌతిక శరీరంపై బంధుమిత్రులకు ఎంత మమకారం ఉన్నా ఆ శవానికి తమ కుల, మత ధర్మాలను అనుసరించి అంత్యక్రియలు నిర్వహించక తప్పదు. అయితే ఇప్పుడు వైద్యశాస్త్రం బాగా అభివృద్ధి చెందింది. మొన్నటి వరకు మనకు బాగా పాపులర్‌అయింది 'రక్తదానం', (ప్లాస్ మా) దానం కూడా. ఈ రక్తాన్ని ఆరోగ్యవంతుల నుండి సేకరిస్తారు. బ్లడ్ బ్యాంకుల్లో సురక్షిత పద్ధతుల్లో బ్లడ్ గ్రూపులవారీగా నిలువచేసి సకాలంలో అవసరమైన రోగులకు అందించడం వల్ల లక్షలాది మంది బతికి బట్టకట్టగలిగారు. ముఖ్యంగా రక్తక్షీణత (హెమరోహజిక్), రక్తలేమి (ఎనిమియా) తలసేమియా, లుకేమియా, మొదలైన వ్యాధులతో బాధపడేవారికి యాక్సిడెంట్లు జరిగినప్పుడు, ఇతర సర్జరీల సమయంలో ఎంతో రక్తస్రావం జరుగుతుంది. అటువంటి వారికి ఈ రక్తదానంతో మళ్లీ జీవం పోయడంతో రక్తదాన పాత్ర చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని ఛాలంజ్‌గా తీసుకొని కొన్ని బ్లడ్‌బ్యాంకులు, ఇతర అనేక స్వచ్ఛంద సంస్థలు విశేషకృషిచేసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడారు. ఆ సేవ ఇప్పటికీ నిరంతరంగా కొనసాగుతుంది. అనేక మంది ప్రముఖుల, సంస్థల జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుల్లో యువతీయువకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, యన్ఎస్ఎస్ మొదలైన వారు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. ఇది శుభసూచకం. ఇటీవల, రక్తదానంతోపాటు 'అవయవ దానం' మొదలైనవి కూడా ఇప్పుడు బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. వైద్య శాస్త్రంలో నూతన ప్రయోగాల ఫలితంగా మొక్కలకు అంటుకట్టినంత లాఘవంతో డాక్టర్లు సర్జరీలుచేస్తున్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి లేదా యాక్సిడెంట్ అయి మరణించిన వ్యక్తుల నుండి కీలకమైన శరీర అవయవాలను, వారికుటుంబ సభ్యుల అనుమతితో సేకరిస్తున్నారు. ఈ అవయాలను అవసరమైన వారికి సర్జరీ ద్వారా 'ట్రాన్స్‌ప్లాంట్ చేసి' ఆ రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు. ముఖ్యంగా కళ్లు, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలైన కీలక అంగాల ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు బాగా ఊపందుకున్నాయి. ఈ అవయవాలను వీలైనంత వేగంగా సురక్షిత పద్ధతుల్లో భద్రపరచి, సుదూర ప్రాంతం



నుండి వివిధ రవాణా సాధనాల ద్వారా ట్రాఫిక్ జామ్ లేకుండా 'గ్రీన్ ఛానల్' ఏర్పరచి, అంబులెన్స్ ద్వారా, డ్రోన్ల ద్వారా తరలించి సకాలంలో హాస్పిటల్స్‌లో సర్జరీచేసి రోగులకు పునర్జీవితం ఇస్తున్నారు. అలాగే వైద్య విద్యార్థులకు ప్రయోగాల కోసం 'శవ దానం' అనే భావన కూడా ప్రజలలో బాగా పాపులర్ అవుతుంది. ప్రముఖ ప్రజాకవి కాళోజి తన పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ముందుగా నిర్ణయించారు. అలాగే వారి అభిమానులు వారి మాటను నిలబెట్టారు. అలాగే కమ్యూనిస్టు నాయకులు, ఇతర ప్రముఖులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించారు. 'మానవ సేవే మాధవ సేవ' కనుక మన శరీరంలోని (రక్తం ప్లాస్మా, ఇతర శరీర అవయవాల దానం అవసరంలో ఉన్న వారికి సకాలంలో అందించడం ద్వారా ఎంతో మందిని బతికించటమే కాకుండా వారి శరీరంతో కలిసి దాతలు కూడా మరికొంత కాలం జీవించే అవకాశం ఉంటుంది. నిజానికి మరణానంతరం భౌతిక శరీరాన్నిదహనం చేసినా? సమాధి చేసినా? ప్రయోజనం లేదు. మనదేశంలో కుల, మత సంప్రదాయాల ప్రకారం తరతరాలుగా ఈ తంతు మన కుటుంబాలలో జరుగుతూనే ఉంది. ఒకప్పుడు సైన్స్ ప్రయోగాలు అంతగా అభివృద్ధి చెందలేదు. కానీ ఇప్పుడు సైన్స్ బాగా అభివృద్ధి చెందింది. కీలక అవయవాల ట్రాన్స్‌ప్లాంటేయన్ ఆపరేషన్లు విదేశాలలో ముందుగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇప్పుడు అవయవ మార్పిడిని మనదేశంలో కూడా అనేక ముఖ్య నగరాలలో చేస్తున్నారు. మన హైదరాబాద్‌లో కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్, కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా తరచుగా జరుగుతున్నాయి. కానీ ఈ మరణం తరువాత 'భౌతిక శరీర దానాన్ని' గురించి శరీర అవయవ దానాల గురించి కానీ ఇంకా మన సంప్రదాయ సమాజంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించవలసి ఉంది. 'అవయవ దానాల గురించి', శవదానాల గురించి చాలా మంది ప్రజలకు తెలియదు. కొద్ది మంది విద్యావంతులకే తెలుసు. కొంతమంది చదువుకున్న వారు కూడా కుటుంబ ఆచారాలు, మత ఆచారాల ప్రభావాలకు లోనై అవయవ దానాలకు, శవదానాలకు ముందుకు రావడం లేదు. అన్ని దానాల కన్నా ఈ 'అవయవ' దానాలు అవసరమైన వారికి ప్రాణం దానం చేస్తాయనే అవగాహన లేదు. ఇలా కుటుంబ సభ్యుని శరీరాన్ని హాస్పిటల్స్‌కు, మెడికల్ కాలేజీలకుఇస్తే దహనం చేస్తే ఖర్చు అవుతుందని ఇలా చేశారని బంధువులు, స్నేహితులు, లోకం ఏమనుకుంటుందోననే అపోహలో చాలా మంది ఉన్నారు. నిజానికి అవయవ దానం పట్ల విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. యువతీ యువకుల విద్యా సిలబస్‌లో చేర్చాలి. వీటికి సంబంధించిన ప్రొసీజర్‌లో కూడా సరళత తీసుకురావాలి. ఈ విషయంలో మన రక్తసంబంధికులు, ఇతర బంధువుల సహకారం తప్పనిసరి. అప్పుడే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఈప్రచార కార్యక్రమాన్ని ఇంకా ఉధృతం చేయాలి. విద్యావంతులు, మేధావులు, రాజకీయ నాయకులు, సినిమా, నటీనటులు, క్రీడాకారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు తరచుగా బహిరంగ సభలు పెట్టి ప్రజలకు ఈవిషయంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత ఉంది. ఇందులో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర చాలా శక్తివంతమైనది. ఈ ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎంత ఎక్కువ అవగాహన కల్పిస్తే అంత ప్రయోజనం ఈ సమాజానికి కలుగుతుంది.

# 'ఎయిమ్స్'లు 25న జాతికి అంకితం



## నేడు జమ్ము-కాశ్మీర్‌లో పర్యటించనున్న ప్రధాని మోడీ

### తర్వాత వరుస టూర్లు, ఎన్నికల సమరానికి సై

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్‌లకు అంకురార్పణ చేస్తోంది. ఈనెల 20న ప్రధాని మోడీ చేతుల మీదుగా పలు విద్యాసంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఆయన సమర శంఖం పూరించేందుకు జమ్మూ పర్యటన కీలకం కానుంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ దగ్గర పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. ఎన్నికల షెడ్యూల్ రానుందనే అంచనాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా పనులకు ప్రారంభోత్సవాలకు ముహూర్తం రెడీ చేసుకున్నది. ఎన్నికల కోడ్‌కు ముందే పలు ప్రాజెక్టులు, శంకుస్థాపనలకు రూ. 30,500 కోట్లతో ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేసేందుకు ఈ నెల 20జమ్మూలో ప్రధాని పర్యటన కొనసాగించనున్నారు. జమ్మూకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం ప్రధాని మోడీ అక్కడ రెండోసారి పర్యటిస్తున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలలో ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్‌గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూనుంచి ప్రారంభించనున్నారు.

కేంద్రీయ విద్యాలయాలకు సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవే కాకుండా ఇతర సంస్థలనూ ప్రారంభిస్తారు. ఈ నెల 25న ప్రధాని మోడీ జమ్మూలో పర్యటించనున్నారు. అక్కడ పూర్తయిన ఎయిమ్స్‌ను ప్రారంభించనుండగా, దేశవ్యాప్తంగా అనేక విద్యా సంస్థలను అక్కడి నుంచే జాతికి అంకితం చేయనున్నారు. జమ్మూలో ఎయిమ్స్‌కు 2019 ఫిబ్రవరిలో మోడీ పునాదిరాయి వేయగా, ఇప్పటికి పూర్తయింది. దీని ప్రారంభంతో కాశ్మీర్, లేహ్ లడక్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందుబాటులోకి రానుంది. 48.1 కిలోమీటర్ పొడవైన బనిహాల్ సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు.

జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉన్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో 2వేల మంది ప్రయాణీకులకు సేవలందనున్నాయి. జమ్మూ కత్రా నడుమ నిర్మించిన ఢిల్లీ అమృత్‌సర్, కత్రా ఎక్స్‌ప్రెస్ వే రెండు ప్యాకేజీలను, ఇతర ముఖ్య రహదారుల పనులకు ఆయన శంఖుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు రూ 677కోట్లతో ప్రారంభిస్తారు.

మార్చి రెండో వారంలో 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందన్న అంచనా నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెలనుంచి మార్చి 7 వరకు ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

25న ఎయిమ్స్‌లను జాతికి అంకితం చేసిన తర్వాత 28న విశాఖలో హెచ్‌పీసీఎల్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. మంగళగిరి ఎయిమ్స్‌తో పాటు విశాఖలో నిర్మించిన మైక్రో బయోలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, పీఎం అభిజమ్ పథకంకింద నిర్మించిన 9 క్రిటికల్ కేర్ బ్లాకులను జాతికి అంకితం చేయనున్నారు.



## ఆదివాసీ మహిళ కావడం ముర్మ్ముకు అనర్హతా?

### అందుకే రామాలయ ప్రారంభానికి ఆహ్వానించలేదు: రాహుల్ ఆరోపణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ఆదివాసీ మహిళ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మోడీ సర్కార్ అనుమతించలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపిలో ఆమెథి భారత్ జోడో నాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ పర్యటించారు. ద్రౌపపతి ముర్ముని ఆదివాసి మహిళ అయినందునే ఈ కార్యాక్రమానిక ఆహ్వానించలేదని, అంత ఆర్భాటంగా నిర్వహించినా.. అక్కడ ఎవరైన దళితులు కనిపించారా అని ప్రజలను ప్రశ్నించారు. ఆ కార్యక్రమంలో ఎవరైనా రైతు, కార్మికులు చూశారని ఎక్కడ ఒబిసి ప్రజలు కనిపించలేదని అన్నారు. వ్యాపారవేత్తలంతా అక్కడే ఉన్నారు. అమితాబ్బచ్చన్, ఐశ్వర్యరాయ్, నరేంద్ర అక్కడే అక్కడే ఉన్నారని గుర్తు చేశారు. భారత్ అణగారిన వర్గాల వారితే మీది కాదు. మీరు పైకి మాత్రం భారత్‌మాతాకి జై అంటూ హెలికాప్టర్లలో తిరుగుతూ సొమ్ము చేసుకుంటారని కాషాయ పాలకులను ఉద్దేశించి రాహుల్ ఆరోపణలు గుప్పించారు. తాము అధికారంలోకి రాగనే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని పునరుద్ఘాటించారు. రైతులను దేశ రాజధాని కిరాకుండా అడ్డుకుంటున్నారని వారేం గొంతెమ్మ కోరికలు కోరడంలేదు. కేవలం మద్దతు ధరకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. అదేమి విషయంకాదని రాహుల్ పేర్కొన్నారు. తాము అధికారం చేపడితే కుల గణన నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఓబీసీ, దళితులు, గిరిజనుల శాతాన్ని నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.



## ఎవరితో పొత్తు లేదు

### ఒంటరిగానే పోరు: మాయావతి

**లక్నో, ఫిబ్రవరి19:** బిఎస్పీనేత మాయావతి క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోరు చేయనున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీతోను పొత్తు ఉండబోదన్నారు. తమ పార్టీ స్వంతంగానే ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. ఎన్నికల వేళ వస్తున్న ఊహాగానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె దీనిపై ఓ పోస్టు చేశారు. తమ పార్టీపై కొందరు పొత్తు గురించి రూమర్లు చేస్తున్నారని, అంటే తమ ప్రమేయం లేకుండా ఎవరు గెలువరన్న విషయం స్పష్టం అవుతోందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజనం, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానో పోటీ చేయనున్నట్లు మాయావతి తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీతో బిఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ గైర్హాజర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరుసగా ఆరవసారి కూడా డుమ్మా కొట్టారు. మూడు రోజుల క్రితం ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీచేసి సోమవారం నాడు తమ కార్యాలయానికి విచారణకు రావాలని కోరడం తెలిసిందే. ఇంతకు ముందు ఐదుసార్లు ఇడి అధికారులు ఇలాగే నోటీసులు ఇవ్వగా ఒక్కసారి కూడా కేజ్రీవాల్ హాజరుకాని విషయం విదితమే. అయితే ఆరవసారి తాఖీదులకు తప్పకుండా రావాలని ఇడి కోరగా దీనిపై ఆ సమయంలో స్పందించని కేజ్రీవాల్ సోమవారం ఉదయం తాను విచారణకు రావడంలేదని ఇడికి సమాచారం పంపారు. ఐదవసారి విచారణకు కేజ్రీవాల్ హాజరు కాకపోవడంతో వారం రోజుల క్రితం ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ సిఎంకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయగా దీనిపై న్యాయస్థానం కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. కోర్టు సమన్లతో కేజ్రీవాల్ వర్చువల్‌గా విచారణలో పాల్గొన్నారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయగా దీనిపై ఆయన మండిపడ్డారు.

ఇదే విషయమై విచారణ కోర్టులో వుండగా అధికారులు తనకు ఎలా సమన్లు జారీ చేస్తారని ప్రశ్నించారు. తన హాజరీకి సంబంధించి కోర్టులో ఏ విషయం తేలేవరకు తాను ఇడి విచారణకు హాజరుకాబోనని ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. కోర్టుకు వెళ్లింది ఇడి అధికారులేనని, తాను వెళ్లలేదని ఆయన స్పష్టం చేశారు. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇడి అధికారులు గత ఏడాది ఏప్రిల్ నెలలో తొమ్మిది గంటల పాటు మొదటిసారి విచారించారు. ఆ తరువాత ఆయన విచారణకు రావడం లేదు. ఇదే కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌లు ఏడాదికి పైగా జైల్లో వున్నారు.

## కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఊరట

### రాష్ట్ర హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రహదారులను దిగ్బంధించి ప్రజలకు అసౌకర్యం కల్పించారని కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై నమోదైన కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది, దీంతో ఆయనకు భారీ ఊటర లభించనట్లయింది. ఈ కేసులో ఆయనతోపాటు ఇతరులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు నిలుదల చేస్తూ స్టే ఇచ్చింది.

గత బిజెపి ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప సొంత గ్రామంలో చేసిన పనులకు 40శాతం కమిషన్ డిమాండ్ చేశారని ఆరోపిస్తూ సంతోష్ పాటిల్ అనే కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. దీంతో సిఎం రాజీ నామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా అప్పటి సిఎం బసవరాజ్ బొమ్మై నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ద రామయ్యతోపాటు ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు మార్చ్‌చేశారు. రహదారులను దిగ్బం ధించి ప్రయాణీకులకు అసౌకర్యం కల్పించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని సిఎం చేసిన అభ్యర్ధనను ఆ రాష్ట్ర హైకోర్టు త్రోసిపుచ్చింది. నిబంధనలు అందరికీ సమానమేనని సూచించింది.

కీలక వ్యాఖ్యలు చేసి ప్రజాప్రతినిధులు మినహాయింపు ఏమీ కాదని వ్యాఖ్యానించింది. రూ. 10వేల జరిమానా విధించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆదేశాలనుంచి ఆయనకు సుప్రీంకోర్టు ఊటర కల్పించేలా స్టేను ఇచ్చింది.

## గిరిజన తెగల మధ్య చెలరేగిన హింస



### పపువా న్యూగునియాలో 64 మంది మృతి

**పోర్ట్ మోర్సీబీ, ఫిబ్రవరి 19:** పపువా న్యూగునియా దేశంలో జరిగిన హింసలో 64 మంది మృతి చెందారు. ఆ దేశంలోని పర్వత శ్రేణుల్లో ఉండే రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ జరిగింది. ఓ దళం తమ వద్ద ఉన్న ఆయుధాలతో.. మరో తెగపై కాల్పులు జరిపింది. ఎంగ్వా ప్రావిన్సులో ఈ రక్తపాతం చోటుచేసుకున్నది. పర్వత ప్రాంతాల్లో చాలాకాలం నుంచి వర్గపోరు నడుస్తోంది. అయితే గత వారం చివరలో జరిగిన హింస మరీ దారుణమని అధికారులు చెబుతున్నారు. అక్రమంగా ఆ దీవిలో ఆయుధాలు వచ్చినట్లు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. దీంతో స్థానిక గిరిజన తెగల మధ్య ఘర్షణ మొదలైంది. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలో మీటర్ల దూరంలో ఉన్న వాబాగ్ పట్టణంలో ఎక్కడ చూసినా మృతదేహాలు ఉన్నాయి. ఆ మృతదేహాలను పోలీసులు సేకరిస్తున్నారు. హైల్యాండ్స్ ప్రాంతంలో జరిగిన హింసలో ఇదే అతిపెద్ద ఘటన అని అధికారి జార్జ్‌కాకస్ తెలిపారు. హింసాత్మక ఘటనకు చెందిన గ్రాఫిక్ వీడియోలు పోలీసులకు చేరాయి. కాల్పులు జరిగిన ప్రాంతానికి చెందిన ఫొటోలు కూడా రిలీజ్ అయ్యాయి. ట్రక్కుల్లో మృతదేహాలను లోడ్ చేస్తున్న దృశ్యాలు కలిచివేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

భూమి, సంపద కోసం గిరిజనుల మధ్య గొడవ జరుగుతోంది. అయితే గత యేడాది మూడు నెలలపాటు ఆ ప్రాంతంలో లాక్‌డౌన్ కూడా విధించారు. హింస నేపథ్యంలో అక్కడ కర్ఫ్యూ, ప్రయాణ ఆంక్షలు విధించారు. గత యేడాది ఆగస్టులో కూడా అక్కడ భారీ హింస చోటుచేసుకున్నది. ఇటీవల జరిగిన కొట్లాటలో సుమారు 17 గిరిజన తెగలకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. పపువా న్యూ గునియాలో జరిగిన ఊచకోతపై పొరుగు దేశం ఆస్ట్రేలియా విచారం వ్యక్తంచేసింది. ఆ మారణహోమం చాలా కలవరపెడుతున్నట్లు తెలిపింది.

## అమెరికాలో కాల్పులు

### ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు




**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ఇండియానా పోలీస్ నగరంలో వాఫెల్ హౌజ్ రెస్టారెంట్‌లో ఫైరింగ్ జరిగింది. ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతిచెందగా మరో అయిదుగురు గాయపడ్డారు. ఆరుగురికి తూటా గాయాలుండగా ఏరియా ఆస్పత్రిలో ఓ మహిళ మృతిచెందినట్లు అధికారులు చెప్పారు.మరో మహిళ పరిస్థితి విషమంగా ఉందన్నారు.రెండు గ్రూపుల మధ్య జరిగిన గొడవల వల్లేఈ కాల్పులు చోటు చేసుకున్నాయని సాక్షులు చెపుతున్నారు. ఇప్పటివరకు పోలీసులు ఎవర్ని అరెస్టు చేయలేదు.

## కాంగ్రెస్‌కు 15 ఎంపి సీట్లు కేటాయిస్తాం

### సీట్ల సర్దుబాటు కుదిరితే రాహుల్ న్యాయయాత్రలో పాల్గొంటాం: అఖిలేష్ యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకుంటామని, అందుకోసం తమ పార్టీ కాంగ్రెస్‌కు 15 లోక్‌సభ స్థానాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాజ్‌వాద్ పార్టీ ప్రకటించింది. తమ రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరితే, మిగతా స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ వీలుండదని ఆ పార్టీ స్పష్టంచేసింది. తమ షరతును అంగీకరిస్తేనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొంటామని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వాదీ పార్టీ సోమవారం స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై పలుమార్లు చర్చలు జరిపామని, అనేక జాబితాలను కూడా మార్చుకున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ఆదివారం రాహుల్ యాత్ర ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రారంభమైంది.

యాత్రలో ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే బాబు గంజ్ యాత్రలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇంచార్జ్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ వెల్లడించారు. రాహుల్ యాత్రలో అఖిలేష్‌యాదవ్ పాల్గొంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇదిలా ఉండగా, బిజెపిని నిలువరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, సీట్ల సర్దుబాట్లు జరగక పోవడంతో పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ సొంతంగా పోటి చేస్తుందని పార్టీ అధ్యక్షురాలు, సిఎం మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## 77 యేళ్లకు ఎగిరిన మువ్వన్నెల జెండా

### సంబరాలు చేసుకొంటున్న గ్రామస్థులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** స్వాతంత్ర్యం వచ్చి 77 యేళ్ల పూర్తయినా ఇంకా దేశంలో కొన్ని ప్రాంతాలు జనజీవన స్రవంతిలో కలవకుండా ఉన్నాయి. అందులో కొన్ని గిరిజన, ఆదివాసీ గూడాలు ఉండగా మరికొన్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జాతీయ జెండా ఎగరని ఒక ఊరిలో తాజాగా మువ్వన్నెల పతాకం ఎగిరింది. దీంతో ఆ గ్రామస్తులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. అయితే అది మావోయిస్టుల చెరలో ఉన్న గ్రామం కావడం గమనార్హం. చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోని పువర్తి గ్రామం ఇప్పుడు వార్తల్లో నిలిచింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ఆ పువర్తి గ్రామంలో జెండా ఎగిరింది. ఇది మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన ఈ పువర్తి మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా స్వగ్రామం కావడం గమనార్హం. ఇక ఆ గ్రామంలో ప్రభుత్వానికి సమాంతరంగా మావోయిస్టులు ప్రభుత్వాన్ని నడిపేవారు. దీంతో ఆ ప్రాంతంలోకి వెళ్లాలంటేనే పోలీసులు వెనక్కి తగ్గేవారు. ఇక హిడ్మా కోసం పోలీసులు ఎన్నో ఆపరేషన్లు చేపట్టినా వాటి నుంచి తప్పించుకుని పోలీసులకు సవాల్ విసిరేవారు. ఈ క్రమంలోనే పువర్తి చుట్టుపక్కల పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తూ క్రమంగా ముందుకెళ్లిన భద్రతా బలగాలు చివరికి ఆ గ్రామలోకి వెళ్లి అక్కడ జెండా ఎగురవేశాయి.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో తగ్గిన భారత్ ర్యాంక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ర్యాంకు పతనమైంది. గతేడాదితో పోలిస్తే ఒక్క స్థానం పతనమై 84వ ర్యాంకు నుంచి 85వ ర్యాంకుకు పడిపోయింది. ప్రఖ్యాత హెన్లీ పాస పోర్టు ఇండెక్స్ 2024 నేడు విడుదలైంది. ఈ సూచీలో భారత్ ర్యాంకు పడిపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గతేడాది భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాలకు వీసాతో పని లేకుండా వెళ్లే వీలుండేది. ఈ యేడాది ఆ సంఖ్య 62 దేశాలకు పెరిగినప్పటికీ, ర్యాంకింగ్స్‌లో భారత స్థానం పతనమైంది. భారత పర్యాటకులు వీసా లేకుండానే రావచ్చంటూ గత కొన్ని నెలల వ్యవధిలోనే ఇరాన్, మలేసియా, థాయ్‌లాండ్ దేశాలు కూడా ప్రకటించాయి. ఇక, హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ 2024 జాబితాలో ఫ్రాన్స్ నెంబర్‌వన్‌గా నిలిచింది. ఫ్రాన్స్ పాస్‌పోర్టు ఉంటే 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. ఈ జాబితాలో జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ కూడా పైవరుసలో ఉన్నాయి.

అదే సమయంలో హెన్లీ పాస్ పోర్ట్ ఇండెక్స్ జాబితాలో పాకిస్తాన్ స్థానంలో ఎలాంటి మార్పు లేదు. గతేడాది పాకిస్తాన్ 106వ స్థానంలో ఉండగా, ఇప్పుడు అదే స్థానంలో ఉంది. మరో పొరుగుదేశం బంగ్లాదేశ్ 101 నుంచి 102వ ర్యాంకుకు పడిపోయింది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఇటీవల భారత్‌తో సై అంటే సై అంటున్న మాల్దీవులు హెన్లీ పాస్‌పోర్టు జాబితాలో 58వ ర్యాంకులో కొనసాగుతోంది. మాల్దీవుల పాస్‌పోర్టుతో 96 దేశాలకు వీసా లేకుండా నిరభ్యంతరంగా వెళ్లి రావచ్చు.

## యుపి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది: మోడీ

**లక్నో,ఫిబ్రవరి 19:**ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో యూపీలో పరిస్థితులు మారిపోయాయని పేర్కొన్నారు. ప్రధాని మోడీ యూపీ పర్యటనలో భాగంగా .. లక్నోలోని ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్ సదస్సులో మోడీ పాల్గొన్నారు.గ్రౌండ్ బ్రేకింగ్ 4వ ఎడిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఎం మోడీ మాట్లాడారు. గడిచిన 7 ఏళ్లలో యూపీలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని అన్నారు.రెడ్ టేప్ సంస్కృతి పోయి.. రెడ్ కార్పెట్ సంస్కృతి వచ్చిందని చెప్పారు. యూపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొస్తున్నాయని మోడీ తెలిపారు. భారత్‌లో అభివృద్ధిపై విదేశాల్లో చర్చ జరుగుతోందని అన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధిచెందుతాయి. ఇది తమ గ్యారెంటీ అని మోడీ స్పష్టంచేశారు. అంతకు ముందు ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ పరిధిలోని ఐంచోడ కాంబోహ్‌లోని శ్రీకల్కి ధామ్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-110

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 110 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,163కు చేరింది.

## చండీగఢ్ మేయర్ ఎన్నికపై 'సుప్రీం' సీరియస్!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను తారుమారు చేశారన్న కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నందుకు చండీగఢ్ రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాలని పేర్కొంది. ఆయన్ను రేపు విచారణకు రావాలని తెలిపింది. అంతేకాక మేయర్ ఎన్నికలకు సంబంధించిన పత్రాలను రేపు సుప్రీంకోర్టుకు తీసుకురావాలని ఆదేశించింది.అందుకోసం ఒక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని పంజాబ్,హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. జ్యుడిషియల్ అధికారి, రికార్డులకు భద్రత కల్పించాలని తెలిపింది. రేపు మధ్యాహ్నం 2గంటలకు బ్యాలెట్ పేపర్లు, ఓట్ల లెక్కింపు మొత్తం వీడియో రికార్డింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయయిన దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది. అయితే రిటర్నింగ్ అధికారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.చండీగఢ్ మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ అత్యున్నత న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. విచారణ సందర్భంగా సిజెఐ డివై చంద్రచూడ్,జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అనిల్ మసీహ్‌ను పలు ప్రశ్నలు సంధించింది. నిజాయితీ సమాధానాలు చెప్పకుంటే తనపై విచారణ చేయిస్తామని హెచ్చరించింది. మేము వీడియో చూశాము, బ్యాలెట్ పేపర్లపై క్రాస్‌మార్కులు వేస్తూ కెమెరాను చూసి ఏం చేస్తున్నారు. ఎందుకు వేశారనని ప్రశ్నించింది.ఎనిమిది బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్కులు వేసినట్లు అంగీకరించిన రిటర్నింగ్ అధికారి.. చెడిపోయిన బ్యాలెట్ పత్రాలను వేరుచేయవలసి ఉన్నందున అలా చేశానన్నారు. మీరు ఎందుకు బ్యాలెట్ పత్రాలు పాడు చేశారని సంతకం మాత్రమే చేయడమే మీబాధ్యత ఇతర గుర్తులు వేయవచ్చని నిబంధన ఎక్కడ ఉన్నదని ప్రశ్నించారు? అనంతరం చండీగఢ్ అడ్మినిస్ట్రేషన్ తరపున వాదిస్తున్న సొలిసియేటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతావైపు తిరిగి రిటర్నింగ్ అధికారి నిల్ మసీహ్‌ను రేపు మళ్లీ ప్రాసిక్యూట్ చేయాలనఇన ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఆయన జోక్యం కల్పింగించుకుంటున్నాడని సీజేఐ పేరొకన్నారు. తాజా ఎన్నికకలు నిర్వహించే బదులు కొత్త రిటర్నింగ్ అధికారితో ఓట్లను లెక్కించాలని తొలుత ప్రతిపాదించారు. బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన తర్వాత ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## సందేశ్ ఖాలీ కేసులో పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుపై సుప్రీం స్టే



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:** సందేశ్ ఖాలీ కేసులో పశ్చిమ బెంగాల్ ఉన్నతాధికారులకు లోక్‌సభ సెక్రటేరియట్ ఇచ్చిన నోటీసులను సుప్రీం కోర్టు నిలిపివేసింది. బెంగాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు కోర్టు దీనిపై స్టే ఇచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం రేపుతున్న సందేశ్‌ఖాలీ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసు పార్లమెంటరీ కమిటీ చేపట్టిన దర్యాప్తుపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది.దీనిపై లోక్‌సభ సెక్రటేరియట్, కేంద్ర హోంశాఖకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.మహిళలపై రాజకీయ నాయకులు, గూండాలు లైంగిక వేదింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలతో సందేశ్‌శలీలో గత కొద్దిరోజులుగా ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల బాధితులను కలిసేందుకు వెళ్తుండగా చోటు చేసుకున్న ఘర్షణల్లో బెంగాల్ బిజెపి అధ్యక్షుడు. ఎంపి సుకాంత మంజుందార్ గాయపడ్డారు. దీంతో ఆయన లోక్‌సభ సచివాలయానికి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన లోక్‌సభ సెక్రటేరియట్ ప్రివిలేజెస్ కమిటీ..పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర డిజిపి ఇతర ఉన్నతాధికారులకు నోటీసులు జారీచేసింది. సోమ వారం కమిటి ఎదుట హాజరుకావాలని ఆదేశించించింది.ఈ పిటిషన్‌పై నేడు దర్యాప్తు చేపట్టిన అత్యుత్తమ న్యాయస్థానం.. నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ లోక్‌సభ సెక్రటేరియట్, బిజెపి ఎంపి సుకాంత, కేంద్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది.




సమావేశం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్కిల్‌డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్

## 21న సిడాప్‌లో శిక్షణపొందిన పూర్వవిద్యార్థుల సమావేశం

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సొసైటీఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రయిజెస్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజికెవై) ద్వారా శిక్షణ పొంది బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన యువతతో ఈనెల 21వతేదీ విజయవాడలో సమావేశం నిర్వహించనున్నట్లు స్కిల్‌డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఈమేరకు సోమవారం ఉదయం అమరావతి సచివాలయంలోని బ్లాక్-5లో ఏపి ప్రభుత్వసలహాదారు గాది శ్రీదర్‌రెడ్డితో కలిసి సమావేశం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ గత ఏడాది జోన్-1 సమావేశంకి విశేష స్పందన లభించటంతో ఇప్పుడు జోన్-2లో శిక్షణ పొంది ఉద్యోగాలు చేస్తున్న వారితో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే ఈకార్యక్రమం ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్యాంప్రసాద్, స్టేట్ మిషన్ మేనేజర్లు ఎం.విజయకుమార్, డి.లక్ష్మి, ఎల్.ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ వార్తలతో నాకు సంబంధం లేదు

### ఏపీ రాష్ట్ర ఎన్నికల అధికారి కీలక ప్రకటన

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని కొన్ని సామాజిక మాధ్యమాలో,కొన్ని టీవీలో తన పేరిట ట్రోల్ అయిన ప్రకటనలకు ఎటువంటి సంబంధం లేదని రాష్ట్ర ఎన్నికసంఘం ప్రధాన అదికారి(సీఇవో) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.తాను ఎటువంటి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించలేదన్నారు.ఇది పక్కా ఫెక్ న్యూస్ అన్నారు.ఈ నకిలీ వార్తతో తమ కార్యాలయానికి ఎటువంటి సంబంధంలేదని,ఈప్రకటన ట్రోలింగ్ తీసుకుని వచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

## నేటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భువనేశ్వరి 'నిజం గెలవాలి'

**అమరావతి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, చిత్తూరు, జిడి నెల్లూరు,సత్యవేడు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో మనస్థాపంతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలును వారింటికి వెళ్లి పరామర్శించనున్నారు. 4 రోజుల్లో 15 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.3లక్షల చెక్కును ఆర్థిక సాయంగా భువనేశ్వరి అందజేయనున్నారు. కాగా ఈనెల 21వ తేదీన కుప్పం నియోజకవర్గంలో



మహిళలతో భువనేశ్వరి 'మాటా మంతి'లో పాల్గొంటారు..అంతేకాకుండా కుప్పంలో 3 అన్నాక్యాంటీన్లను ప్రారంభించనున్నారు.

## స్థానికత అంశంపై రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ కోసం ఏపీ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానికత అంశంపై రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ కోసం ఏపీ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. స్థానికత ఆధారంగా విద్యాసంస్థల్లో రిజర్వేషన్ల కోటా కోసం సవరణ లేని పక్షంలో కొత్తగా ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్ళు పూర్తి అవుతున్న నేపథ్యంల రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పదేళ్ళ పాటు స్థానికతపై రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు కావాలని కేంద్రం విభజన చట్టంలో పేర్కొన్నారు.ఈ గడువు 2024 జూన్2 తేదీతో ముగియనుండటంతో ప్రస్తుతం సవరణ లేదా కొత్త ఉత్తర్వుల ప్రతిపాదనల కోసం కమిటీని ఏర్పాటు చేసారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్గఆ 8 మంది ఉన్నతాధికారలు సభ్యులుగా ఉన్నారు.రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని కమిటీకి సూచిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి,స్థానికత కోటా అంశంపై విద్యార్థులు,అసోషియేషన్లు,యూనియన్లు,నిపుణులు, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.

## చంద్రబాబు సవాల్‌పై ఎందుకు స్పందించరు?

### టిడిపి నేత బొండా ఉమా సూటిప్రశ్న

**అమరావతి, పిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ పార్టీ అధినేత చంద్రబాబు సవాల్ విసిరి 24 గంటలు కావస్తున్నా. సిఎం జగన్‌రెడ్డి స్పందించటం లేదన్నారు. జగన్‌రెడ్డి అర్జునుడు కాదు .. ఉత్తర కుమారుడు అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా అన్నారు. జగన్‌రెడ్డి నిజాయితీపరుడైతే, రాప్తాడు సభలో చెప్పిన చెప్పినవన్నీ నిజాలయితే, టిడిపి అధినేత సవాల్‌పై ఎందుకు స్పందించలేదన్నారు.. రాప్తాడు సభలో కల్తీమద్యం తాగి మత్తులో ఉన్న ప్రజల ముందు జగన్‌రెడ్డి ప్రగల్బాలు పలికి వీరంగం చేశారన్నారు. చంద్రబాబు బహిరంగ చర్చకు సిద్ధం అనగానే, తుర్రుమని తాడేపల్లికి వెళ్లి తలుపులేసుకుని పడుకున్నారన్నారు.

**చంద్రబాబు అంటేనే అభివృద్ధి, సంక్షేమం:** చంద్రబాబు అంటేనే అభివృద్ధి, సంక్షమం అని ఆయన పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అర్జునుడు కాదని, ఉత్తర కుమారుడు ఉత్తుత్తి ప్రగల్బాలతో ప్రజల్ని మోసగించటం తప్ప ఏమీ లేదన్నారు. ఓటమి భయంతో నిరాశ నిస్పృతలో ఉన్న సిఎం జగన్ చివరకు ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితిలో 14 ఏళ్ల సిఎంగా పనిచేసి, ఉమ్మడి రాష్ట్రంలో తనదైన అభివృద్ధి ముద్ర వేసిన



చంద్రబాబు ప్రజలకు, రాష్ట్రానికి ఏమీ చేయలేదని చెప్పే, దుస్థితికి దిగజారాడని బొండా ఉమ అన్నారు. కల్తీ మద్యం, అక్రమ ఇసుక దోపిడీతో కొట్టేసిన సొమ్మే జగన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చారన్నారు.. ఆయనజేబులో నుంచి రూపాయి కూడ ఇవ్వలేదన్నారు.

**జగన్‌రెడ్డి దేనికి సిద్ధమంటే? :** ప్రశ్నించేవారిపై దాడులు చేయటానికి , తన పార్టీ వారితో చేయించటానికి అందుకు ఉదాహరణ రాప్తాడు సభలో చంద్రబాబు మీడియా నుంచి పలు ప్రశ్నలను సంధించారని అన్నారు. జగన్‌రెడ్డి నిజాయితీ పరుడు అయితే రాప్తాడు సభలో చెప్పినవన్నీ నిజాలైతే చంద్రబాబు సవాల్‌కు ఎందుకు స్పందించటం లేదన్నారు.

# డేటా నమోదుకాని లక్షపైగా వలంటీర్లు

### వారిపేర్లతో రూ.617 కోట్ల అవినీతి

### వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రైవేటు ఏజెన్సీకి లబ్ధి

### వలంటీర్ వ్యవస్థ లోపాలను ప్రశ్నించిన పవన్‌పై కేసులు

### తెనాలిలో మీడియాతో నాదెండ్ల

**అమరావతి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు సులభతరమైన సేవ పేరుతో వలంటీర్లను భారీగా ఏర్పాటుచేశామని చెబుతున్న వలంటీర్లలో డేటా అసలు నమోదు కాలేదని, వారున్నారా? లేదా? అనే దానిపై స్పష్టత లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. వలంటీర్లకు ఇస్తున్న గౌరవ వేతనం ఎవరి జేబుల్లోకి వెళ్తోంది?, ఏటా డేటా లేని వలంటీర్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.617 కోట్ల గౌరవ వేతనాలు ఎవరు మింగేస్తున్నారు? అసలు వీరంతా ఎవరు? ఎక్కడున్నారు? అని మనోహర్ ప్రశ్నించారు. సోమవారం తెనాలిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా డేటా నమోదు కాని వలంటీర్ల కోసం చెల్లిసునతన్న గౌరవ వేతనం మొత్తం రూ.617 కోట్లు.. అని అంటే నెలకు రూ.51 కోట్లు అని చెప్పారు.. డేటా లేని వలంటీర్లకు ఏ పద్ధతిలో గౌరవవేతనాలు ఇస్తున్నారో, ఎవరికి ఇస్తున్నారోన బయటపెట్టాలని మనోహర్ డిమాండ్ చేశారు.. వలంటీర్ల పేరుతో జరుగుతున్న భారీ అవినీతిలో ఎవరి పాత్ర ఏంటో? ప్రజల ముందు పెట్టాలన్నారు. వలంటీర్ల డేటా లేని టాప్ 5 జిల్లాల వివరాలు చూస్తే తూర్పు గోదావరి 19,366, గుంటూరు 13066, కృష్ణా 11,725, చిత్తూరు 11,400, విశాఖ పట్నం జిల్లాల్లో 10,586 మంది వలంటీర్ల డేటా ఇప్పటికీ కన్పించటం లేదన్నారు. అసలు వలంటీర్లు ఎవరికి రిపోర్టు చేయాలి? వీరికి సంబంధించిన అధికారి ఎవరు? అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.

**వలంటీర్ల వ్యవస్థ లోపాలపై ప్రశ్నించిన పవన్:** వలంటీర్లు, వ్యవస్థలపై తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఎపుడూ తప్పుగా మాట్లాడలేదని, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యానించలేదని మనోహర్ తెలిపారు. వారాహి యాత్రలో పవన్‌కళ్యాణ్ వలంటీర్ల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం, వ్యవస్థ పనితీరుపైనే సూటిగా మూడు ప్రశ్నలు సంధించారని తెలిపారు. వలంటీర్లను పవన్‌ఏదో అన్నట్లు కించపరిచేలా మాట్లాడిన్ట వైకాపా అధినాయకుడితో సహా వైకాపా నాయకులంతా పవన్ మాటలను వక్రీకరించారని తెలిపారు. వలంటీర్ల విషయంలోనూ ప్రభుత్వం తీరును మరోసారి ఆధారాలతో మాట్లాడుతున్నామని నాదెండ్ల మనోహర్ అన్నారు.

**వలంటీర్ల వ్యవస్థకు చట్టబద్ధత ఉందా?:** సచివాలయాల విషయంలో ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాయాల చట్టంలో వలంటీర్ల వ్యవస్థకు చట్టపరమైన ఎలాంటి అనుమతి లేదన్నారు. ఈ చట్టం మొత్తం మీద వలంటీర్లకు సంబంధించి ఒక్క పదం కూడ చేర్చలేదన్నారు. ప్రభుత్వం మొట్టమొదట ఏర్పాటు చేసిన



15,004 గ్రామ,వార్డు సచివాలయాలోన్ల 2,65,380 మంది వలంటీర్లను ఉపయోగించుకోబోతున్నామని ప్రకటించిందని తెలిపారు. 2021 అక్టోబర్ 1న ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం 2,47,598 మంది వలంటీర్లు ఉన్నట్టు చూపించారని అన్నారు. 2023 సెప్టెంబర్ 25వ తేదీన మరోసారి ప్రభుత్వం ప్రకటించిన దాని ప్రకారం 2,50,985 మంది వలంటీర్లు ఉన్నట్టు చెప్పారన్నారు. ఇటీవల గుంటూరులో సిఎం వాలంటీర్లంతా నా సైన్యం ...అని చెప్పారో అక్కడ చెప్పిన లెక్క ప్రకారం 2,55,461 మంది పెరిగినట్టు చూపించారని అన్నారు. ప్రజాదనం నుంచి ఇంత మందికి గౌరవ వేతనాలు ఇస్తుంటే, వీరిని ఏ రకంగా భర్తీ చేస్తున్నారో? దానికి చట్టం పరిధిలో ఉన్న నిబంధనలు ఏంటో? కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని మనోహర్ డిమాండ్ చేశారు.

**ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి ప్రజాధనం ధారాదత్తం:** అసలు వ్యవస్థలో ఏ అధికారికి సంబంధం లేకుండా హైదరాబాద్‌లోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి కార్యకలాపాల కోసం వలంటీర్లు పనిచేస్తున్నారని అన్నారు.

**యువతను నిలువునా మోసం చేశారు:** 2019లో వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని వైకాపా ప్రభుత్వం చెప్పటంతో రాష్ట్రంలోని 7,92,347 మంది యువత ఎన్నోఆశలతో, ఇంకెన్నో ఆకాంక్షలతో ఉద్యోగాలు అని నమ్మి దరఖాస్తు చేశారని మనోహర్ అన్నారు. వీరిలో 21 వేల మంది పీజీ పూర్తిచేసిన వారైతే, లక్షల్లో డిగ్రీ చదివిన వారు ఉన్నారన్నారు. ఇంతమంది యువత ఉద్యోగాలు అని నమ్మి దరఖాస్తు చేస్తే, కనీసం వారి భవిష్యత్ గురించి కూడా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రూ.5వేల గౌరవ వేతనం తప్పితే, మళ్లీ వేతనం పెంచలేద న్నారు. కనీసం వలంటీర్లు ఇచ్చిన ఉద్యోగాలకు చట్టబద్ధత లేకుండా, ప్రైవేటు ఏజెన్సీకి వలంటీర్లు అందించే సమాచారాన్ని చేరవేస్తూ వలంటీర్లను అన్ని రకాలుగా సేవలను వాడుకుంటూ మభ్యపెడుతున్నారన్నారు. ఇదివలంటీర్లను అగౌరవపరి చట్టు కాదా? అని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. వలంటీర్లు జగన్‌ను నమ్మితే, వారిని నిలువునా మోసం చేశారన్నారు. కచ్చితంగా జనసేన-టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత డేటా నమోదుకాని వలంటీర్లకు ఏటా పక్కదారిపడుతున్న రూ.617 కోట్ల ప్రజాధానం విషయంపై విచారణ చేయించి ఈ సొమ్ము ఎటు వెళ్లిందో బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ బేగ్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పార్టీ నేతలు జాకీర్ హుస్సేన్, దివ్వెల మధుబాబు,పసుపులేటిమురళీకృష్ణ పాల్గొన్నారు.

# ఫొటో గ్రాఫర్‌పై కాదు మాపై పోరాడాలి

### జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి నేతలు

**అనంతపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బ్యూరో :** సీఎం జగన్‌రెడ్డితోపాటు ఆయనకు కొమ్ముకాసే రౌడీ మూకలు చేతనైతే మాతో పోరాడాలి, కానీ జర్నలిస్టులపై దాడులు చేయడమేంటని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు సిద్ధం సభలో ఓ ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేయడాన్ని ఆమె ఖండించారు. అనంతపురం నగరంలోని పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను టిడిపి నాయకులతో కలిసి ఆమె పరామర్శించారు. కృష్ణ కుటుంబానికి ధైర్యంచెప్పారు. కృష్ణ ఆరోగ్యం మెరుగుపడే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆ తర్వాత మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, టిడిపి నేతలు శ్రీధర్ చౌదరి, ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, సాలార్‌బాషా, రాజీవ్‌రెడ్డి, దేవళ్ల మురళీ ఇతర టిడిపి నాయకులతో కలిసి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. మీ న్యాయమైన పోరాటానికి తాము కూడా అండగా ఉంటామని టిడిపి నేతలు స్పష్టం చేశారు. అనంతరం టిడిపి నాయకులతో కలిసి జిల్లా ఎస్పీని ప్రత్యేకంగా కలిసి అనంతపురం ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై జరిగిన దాడి సంఘటనను వివరించారు. అక్కడున్న పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అభిప్రాయ పడ్డారు. అయితే సెల్ఫోన్ సిగ్నల్స్ లేని కారణంగా తమకు సమాచారం ఆలస్యంగా అందిందని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.




జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా టిడిపి నేతలు, ఫోటో గ్రాఫర్ కృష్ణను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న నేతలు

అనంతరం మాజీ మంత్రులు పరిటాల సునీత, శ్రీనివాసులు, టిడిపి నేతలు బికె.పార్థసారధి, ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. రాప్తాడు సభలో వైసీపీ రౌడీ మూకలు ఆటవికంగా ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధం సభలో మద్యం సేవించి వందలాది మంది రౌడీ మూకలు పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి నాయకుని ఆదేశానుసారంగానే జరిగాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని విలేకరులు ఫోటో గ్రాఫర్లు తమ విధి నిర్వహణలో భాగంగానే ఫోటోలు తీస్తుంటారని, అలాంటి దానికే మీరు దాడులు చేస్తే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు.ఈ రోజు కృష్ణపై జరిగిన దాడి రేపు మరో జర్నలిస్టుపై కూడా జరుగుతుందని, అందుకే జర్నలిస్టులంతా ఏకం కావాలని ఆమె పిలుపునిచ్చారు. తాము ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని అన్నారు. కృష్ణపై దాడి చేసిన వారి మీద నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. నామమాత్రపు కేసులతో సరి పెడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్‌తోపాటు వైసీపీ నాయకులకు తెలుగుదేశం పార్టీ వారే టార్గెట్ అని మీకు చేతనైతే మాతో పోరాడాలని సునీత సూచించారు. అంతేకానీ నిస్స హాయ స్థితిలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేస్తుంటే ఇక చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మరో రెండు నెలల్లో ఈ దుర్మార్గపు పాలన పోతుందని అప్పుడు కచ్చితంగా ఇలా దాడులు చేసిన వారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# ఆస్తుల విధ్వంసం పెత్తందారీతనం కాదా?

### బహిరంగ చర్చకు ఎందుకు వెన్నుచూపుతున్నారు?: టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సూటిప్రశ్న

**అమరావతి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఏమి అబద్ధాలు చెప్పారోన చెప్పమని సజ్జల ఎదురు ప్రశ్నవేశారని, బహిరంగ చర్చకు ఎందుకు రావాలని మరో ప్రశ్నవేశారని, హామీల్లో 99.5శాతం అమలు చేవామని జగన్ పదేపదే చెప్పేవి పచ్చి అబద్ధాలు అని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.. టిడిపి మేనిఫెస్టోను నెట్ నుంచి తొలగించారని చెప్పేది కూడ కొండంత అబద్ధమని రవీంద్ర పేర్కొన్నారు. మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానని, వారంలో సిపిఎస్‌ను రద్దుచేస్తామని, విద్యుత్ చార్జీలు పెంచనని, అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రానికన్నా రూ.వెయ్యి అదనంగా ఇస్తానని , జాబ్ క్యాలెండర్ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని, రాజధానిగా అమరావతిని మార్చమని, ధరలు అదుపులో పెడతామని ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి ఇస్తామని ఇలా జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 85శాతం అమలు చేయకుండా, మాట తప్పి, మడం తిప్పటమే కాకుండా 99శాతం హామీలు అమలు చేశామని జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. దీనిపై బహిరంగ చర్చకు తమ పార్టీ అధినేత చంద్రబాబు సవాల్ చేశారని గుర్తుచేశారు. జగన్ చెప్పినవన్నీ నిజాలైతే బహిరంగ చర్చకు రాకుండా ఎందుకు వెన్ను చూపుతున్నారు? అని ఆయన ప్రశ్నించారు.. సంక్షేమంపై కూడా జగన్‌రెడ్డి చెప్పేవి అబద్ధాలే అని అన్నారు.. రూ.10 ఇచ్చి పేదల వద్ద నుంచి రూ.వంద కొట్టేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని చంద్రబాబు నిలదీస్తున్నారని అన్నారు. 'వాహన మిత్ర'కు రూ.10వేలు ఇచ్చి రెండోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి , గ్రీన్ టాక్స్ , పోలీసు జరిమానాలు, మద్యం రేట్లు పెంచి డ్రైవర్ నుంచి ఏడాదికి లక్ష కొట్టేస్తున్నారని అన్నారు.. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి, నాన్న బుడిలో లక్ష కొట్టేస్తురని అన్నారు. ఇలా నవరత్నాలు నవ మోసాలయ్యాయని అన్నారు.. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పులు పెంచి ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారన్నారు.. డిబిటి ద్వారా 2.5 లక్షలు సరే, తెచ్చిన 12 లక్షల కోట్ల అప్పులు ఎటుపోయాయి? అని ప్రశ్నించారు.. వేసిన పన్నులు పెంచిన చార్జీల నుంచి వచ్చిన లక్షల కోట్లు ఎవరు మింగారు? అని నిలదీశారు.



2004లో హైదరాబాద్‌లో ఉన్న ఇల్లు అమ్ముకునే పరిస్థితిలో ఉన్న జగన్‌రెడిన నేడు 6 లక్షల కోట్ల ఆస్తులకు అధిపతి ఎలా అయ్యారు? అని ప్రశ్నించారు.. 50 కంపెనీలు, 5 ప్యాలెస్‌లు, వేల ఎకరాలు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు.. నాశిరకం మద్యంపోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడుచేశారన్నారు. 30వేల మందిప్రాణాలు కోల్పోయి వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయన్నారు.. దీనికి కారణం నాశిరకం మద్యం లక్ష కోట్ల అవినీతి కారణం కాదా? నిలదీశారు. అన్న క్యాంటీన్లు,చంద్రబీమా, నిరుద్యోగ భృతి, బెస్ట్ అవైలబుల్ సూల్స్, పండుగ కానుకాలు, ఆదరణ వంటి 120 పథకాలను రద్దుచేసిన జగన్‌నిజమైన పెత్తందారుడు కాదా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్లు దారి మళ్లించటం పెత్తందారీతనం కాదా? అని ప్రశ్నించారు. బహుజనులకు చెందిన 1.4 లక్షల ఎకరాలు కొట్టేయటం పెత్తందారితనం కాదా? అని ప్రశ్నించిన ప్రజల్ని, ప్రతిపక్షాలపైన , మీడియాపైన దాడులు చేయటం, ఆస్తులు విధ్వంసం చేయటం పెత్తందారీతనం కాదా? అని ప్రశ్నించారు.. జగన్ పెత్తందారీతనాన్ని చంద్రబాబుకు అంటగట్టి, చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పటం జగన్‌రెడ్డి నైజం కాదా? అని అన్నారు.పేదల ద్రోహి జగన్ అని అన్నారు. పేదల బాంధవుడు చంద్రబాబు అని అన్నారు. ఈ నిజాల నిగ్గుతేల్చుకోవాలంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తున్నామని మనోహర్ వ్యాఖ్యానించారు.

## శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారం.. ముగ్గురు బినామీల విచారణ పూర్తి

### తదుపరి విచారణ ఐఎఎస్ అధికారి అరవింద్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ ఎపిసోడ్‌లో అతని బినా మీలుగా వున్న ముగ్గురి విచారణను ఎసిపి పూర్తి చేసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వ్యవహరించిన అతని మేనల్లుడు భరత్‌తో పాటు సన్నిహితులు సత్యనారాయణ, భరణిలకు ఎసిబి అధికారులు వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేయడం తెలిసిందే. వీరిని మూడు రోజుల క్రితం దాదాపు 25 గంటల పాటు విచారించిన ఎసిబి అధికారులు శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను వెలికితీశారు. శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో వెలుగుచూసిన 250 కోట్ల రూపాయలకు పైగా అక్ర మాస్తుల కేసులో బినామీల పాత్ర కీలకంగా వుండడం తెలిసిందే.

శివబాలకృష్ణ అక్రమాస్తుల్లో ఎక్కువ భాగం కుటుంబ సభ్యులు, సన్నిహితులై న బినామీల పేరిట వుండడం విదితమే. ఇందులో స్థిర చరాస్తులతో పాటు బంగారు, వెండి, వజ్రాల నగలు కూడా వున్నాయి. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు మొ దటి దఫాగా ముగ్గురిని సుధీర్ఘంగా విచారించారు. శివబాలకృష్ణకు జనగాం, యాదాద్రిలో వంద ఎకరాలకు పైగా విలువైన భూములను శివబాలకృష్ణ ఖరీదు చేసినట్లు ఎ సిబి తేల్చింది. కాగా శివబాలకృష్ణ వ్యవహారంలో అతని బినామీ ఆస్తులను ఇతరులకు విక్రయించడం లేదా బదలాయించడానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలు సా గకుండా చూసేందుకు ఎసిబి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు యాదాద్రి, జనగాం, కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. ఇక శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో రె ండవ దఫాగా హెచ్ఎండిఎ అప్పటి కమిషనర్ అరవింద్ కుమార్‌ను ఎసిబి అధికారులు విచారించనున్నారని తెలిసింది.

సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచారణ చేయనున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే ఎసిబి అధికారులు సర్కారు నుంచి అనుమతులు పొందారని తెలిసింది. శివబాలకృష్ణ కస్టడీ విచారణలో ఐఎఎస్ అధికా రి అరవింద్ పేరు వెలుగు చూడడంతో ఆయనను విచారించేందుకు ఎసిబి రెడీ అవుతోంది.

## తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కారు బోల్తా

### స్వల్పగాయాలు, చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలింపు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట హైవే రోడ్డు వద్ద ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వాహనం బోల్తా పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సోమవారం ఉదయం హైదరాబాద్ నుండి ధర్మపురికి బయలు దేరారు.మార్గమధ్యం ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద ఎదురుగా వస్తున్న లారీని డ్రైవర్ తప్పించపోవడంతో అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొని బోల్తా పడ్డది కారులో ప్రయాణిస్తున్న లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మిగతా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యా యి. గాయపడిన వారిని కరీంనగర్ అపోలో రిచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.లక్ష్మణ్ కుమార్‌కు అన్ని రకాల పరీక్షలు నిర్వహించగా ఆయన ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ నాయకులు,అధికారులు వెల్గటూర్ ఎస్సైతోపాటు పలువురు అపోలో ఆసుపత్రికి వద్దకు చేరుకున్నారు.మెరుగైన చికిత్స నిమిత్తం లక్ష్మణ్‌కుమార్‌ను హైదరాబాద్‌కు తరలించారు.

# ఐటి ఎగుమతుల్లో దేశానికే తెలంగాణ ఆదర్శం కావాలి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సోమవారం ఫ్యాబ్‌సిటీలోని రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంఒయు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**మహేశ్వరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఐటి ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండడమే కాకుండా భారతదేశంలో ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానిఫాక్చరింగ్ హబ్‌గా దేశానికే ఆదర్శంగా నిలవబోతుందని అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశ్రమల ఏర్పాటును మరింత ప్రోత్సహించడంతోపాటు ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర నేతృత్వంలో తమ ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ కంపెనీల కోసం నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకురావడం ద్వారా ఎంఎస్ ఎంఈలను బలోపేతం చేయడం ద్వారా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని ఐటి ఎగుమతుల్లో తెలంగాణ ఒక్క భారతదేశంలోనే కాకుండా అంతర్జాతీయస్థాయికి చేరుకుంటుంద న్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ విదేశాలనుండి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని హార్డ్‌వేర్ పార్క్‌లో అపోలో మైక్రోసిస్టమ్స్ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ ఫ్యాబ్‌సిటీలోని రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంవోయూ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి ఎంతో కీలకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చాలా మంది పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో పెట్టుబడు పెట్టే ప్రతి పారిశ్రామిక వేత్తలు గర్వపడేలా ప్రభుత్వం తగిన ప్రోత్సహం అందిస్తుందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి చేరువలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని తగిన మహేశ్వరంలోని హార్డ్‌వేర్ పార్క్, ఫ్యాబ్‌సిటిలో చిన్న తరహాపరిశ్రమల స్థాపనకు కూడా తెలంగాణ ప్రభుత్వం తగిన సదుపాయాలను కల్పిస్తుందన్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో రూ.210కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోయే అపోలో మైక్రోసిస్టం పరిశ్రమ క్లిష్టమైన రక్షణ, అంతరిక్షసాంకేతికతలపై పని చేస్తోందన్నారు. అంతే కాకుండా స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో ముందుందన్నారు. డిజైన్ ఎలక్ట్రానిక్స్ కోసం పెరుగుతున్న మార్కెట్, ఇటీవలి సంవత్సరాల్లో స్వదేశీ సాం కేతికతలపై దృష్టిపెట్టడం కంపెనీ వ్యాపార సామర్థ్యాన్ని పెంచిందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 8 వందల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఇలాంటి పరిశ్రమలు రాష్ట్రంలో చాలా వరకు ఏర్పాటవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వ్యవస్థాపకుడు కరుణాకర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, టిఎస్‌ఐఐసీ ఎండి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట యోధుడు

## 394 జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గోషామహల్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి ఉత్సవాలను సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. మరాఠ నవయువక్ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ శోభయాత్రను చరిత్రాత్మకమైన పురానాపూల్‌లో ఉన్న దర్బార్ మైసమ్మ ఆలయం నుంచి పెద్దఎతున ప్రారంభించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గౌలిగూడ ఎంజిబిఎస్ సమీపంలో శివాజీ విగ్రహానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి ఈటల రాజేందర్, శాసనసభ్యులు వెంకటరమణరెడ్డి, రాకేష్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్ పాల్గొన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను మహారాష్ట్రలో కూడా కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వ హిస్తుందన్నారు. శివాజీ మహారాజ్ పరాక్రముడిగా, సాహసవంతుడిగా అనేకమంది విదేశీయులు, శత్రు మూకలను ఎదుర్కొని, ఆదర్శవంతమైన పరిపాలన చేశారు. మహారాష్ట్రలో శివాజీ పేరు మీద ఉన్న 8పోర్టులను భారత ప్రభుత్వం తరపున సాంస్కృతిక శాఖ యునెస్కో గుర్తింపు కోసం యునైటెడ్ నేషన్స్‌కు పంపినట్లు చెప్పారు. యునెస్కో గుర్తింపు రావడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుం టున్నట్లు చెప్పారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పనిచేస్తానని చెప్పినట్లు చెప్పారు. పేద బగుడు బలహీన వర్గాల,ప్రజల కోసం హిందూ సామ్రాజ్యవాదం కోసం నిరంతర పోరాటం చేశారన్నారు. శివాజీ అనుకున్నట్లు భారత దేశం కూడా ప్రపంచంలో శక్తివం తంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవికి ఘన సత్కారం

## లాస్ ఏజిల్స్‌లో తెలుగు అభిమానుల సన్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** మెగాస్టార్, పద్మ విభూషన్ చింజీవికి లాస్ ఏంజిల్స్‌లో ప్రవాస భారతీయులు ఘన సన్మానం చేశారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషన్ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. సినీ కళామతల్లికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా కేంద్రం ఈ అవార్డును ప్రకటించింది. ధేశరాజధాని ఢిల్లీలో ఆయన రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఇప్పటికే ఆయనను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సత్కరించగా, తాజాగా అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో తెలంగు అభిమానులు చిరంజీవిని ఘనంగా సత్కరించారు. అమెరికాలోని మెగా ఫాన్స్ మెగా ఫెసిలిటేషన్ ఈవెంట్‌ను ఆదివారం నిర్వహించారు. కన్నుల పండువగా ఉత్సాహపూరిత వాతావరణంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన కార్యక్రమంలో భారీగా అభిమానులు పాల్గొని సందడి చేశారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో చిరంజీవికి ఘనంగా సన్మానించారు. తనను ఆత్మీయంగా సన్మానించిన అభిమానులకు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. తనపై కురిపిస్తున్న ఈ ప్రేమ, అభిమానానికి చాలా సంతోషంగా ఉందన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న చిరంజీవి దంపతులకు తెలుగు అభిమానులనుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. లాస్ ఏంజిల్స్‌కు చెందిన నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సాన్మన సభను అట్టహాసంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న అభిమానులు ఈ సందర్భంగా సందడి చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ నాకొచ్చిన ఈ పురస్కారాన్ని మీకొచ్చినట్లుగా భావించడం సంతోషంగా ఉందని అన్నారు. అవార్డు దక్కడం ఆనందమే...ఆ గురనఇంపుతో నాతోపాటు మీరు సంతోషంగా ఉన్నారు. ఇంతకు మించిన పురస్కారమేముంటుందని అన్నారు. సతీసమేతంగా చిరంజీవి కొన్ని రోజుల క్రితం అమెరికా పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయనను తెలుగు ఫ్యాన్స్ ఘనంగా సత్కరించారు.

# త్వరలో ఉచిత కంటి చికిత్సలు చేయిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కుటుంబం కోసం, పిల్లల కోసం కాకుండా సమాజానికి ఆస్తుల్ని పంచిపెట్టే గొప్ప సంస్కృతి దేశంలో రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో (మన అమెరికన్ తెలుగు అసోసియేషన్), శంకర నేత్రాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటిచికిత్సల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్రంలో కంటి జబ్బులతో బాధపడేవారికి త్వరలో ప్రభుత్వం ఉచిత కంటిచికిత్సలు చేయిస్తుందని హామీ ఇచ్చారు. ఇక్కడ 200 మందికి కంటి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇందులో క్రిటికల్ సమస్యలు ఉన్న వారిని చెన్నైలోని శంకర నేత్రాలయానికి తీసుకెళ్లి అక్కడ వైద్యం అందించడం ఎంతో బాధ్యతతో కూడుకున్నది. ఇలాంటి సత్కార్యంలో భాగం పంచుకోవాలని భావించి ఇక్కడ ఆపరేషన్లు జరగని క్రిటికల్ పేషంట్లు చెన్నై వెళ్లేందుకు అక్కడ వసతికి, చికిత్స ఖర్చులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. ప్రపంచ కుబేరులు బిల్‌గేట్స్, వారెన్‌బఫెట్ లాంటి వారు తమ కుటుంబం జీవించ డానికి సరిపడ నిధులు సమకూర్చి మిగతా ఆస్తిని ఛారిటీల కోసం కేటాయి స్తున్నారని మన దేశంలోనూ ధనవంతులంతా ఇదేవిధంగా సమాజ సేవకు పూనుకోవాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఇరు సంస్థలకు, యాంకర్ సుమకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండర్ శ్రీనివాస్, అడ్వైజర్ ప్రదీప్,శంకర నేత్రాలయ ప్రతినిధి ఆరుల్ కుమార్, నిర్వాహకురాలు ప్రముఖ యాంకర్ సుమాకనకాల తదితరులు పాల్గొన్నారు.


యూసుఫ్‌గూడ కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో శంకర నేత్రాలయ సంస్థ నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# చైర్‌పర్సన్‌పై వీగిపోయిన అవిశ్వాసం

## నిజాయితీవైపే అడుగులు వేసిన కౌన్సిలర్లు

## కోరం లేక వీగిన తీర్మానం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. కోరం సభ్యులు ఎవరు రాక కోరం లేక వీగి పోయింది. పదవి దక్కించుకోవాలని చైర్‌పర్సన్‌గా ఒక్క రోజైనా ఉంటే చాలు అని ప్రయత్నం చేసిన వారి ఆశలు అడియాశలయ్యాయి. ఇక అవిశ్వాస తీర్మానానికి అవకాశమే లేకుండా పోయింది. గతంలో అవిశ్వాసంపై కొంతమంది సభ్యులతో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.


కాపు సీతాలక్ష్మి

ఈ నేపథ్యంలో సోమవారం నాడు అవిశ్వాస తీర్మానం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ముదుంగా 11 గంటలకు అవిశ్వాస తీర్మానాన్ని మధ్యాహ్నం 1.30 గంటలకు వాయిదా వేశారు. తిరిగి 1.30 గంటల నుంచి రెండు గంటల వరకు ఈ అవిశ్వాస తీర్మా నానికి కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో ఒకే ఒక కౌన్సిలర్ హాజరుకావడంతో కోరం లేక అవిశ్వాస తీర్మానం వీగిపో యిందని, చైర్‌పర్సన్‌గా కాపు సీతాలక్ష్మి కొన సాగుతారని ఆర్డీవో ప్రకటించడం జరిగింది. 28 మంది తనకే మద్దతు పలికారని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజల మనుషు లుగా వారి హృదయాల్లో నిలిచిన కౌన్సిలర్లు ప్రజల శ్రేయస్సు కోసమే పని చేస్తారని, ఎప్పటికైనా న్యా యమే గెలుస్తుందని, ప్రలో భాలకు ఎట్టి పరిస్థితుల్లోను లొంగ కూడదని, తనకు మద్దతుగా నిలిచిన వారికి చైర్‌పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు టైం అయినప్పటికీ ఎవరు రాకపోవడంతో కోరం లేదని

## రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్యకు డిప్యూటీ సిఎం భట్టి శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సోమవారం ఉదయం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్కను ప్రజాభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా రాజయ్యకు మల్లు భట్టి విక్రమార్క పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేన్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఎం రమేశ్, సంకెపల్లి సుధీర్‌రెడ్డి, మాలోతు నాయక్ నియామకం అయ్యారు. ఆదివారం వీరు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ స్మితాసబర్వాల్ హాజరయ్యారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి కోరుట్ల నాయకులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కోరుట్ల నాయకులు పెద్దఎత్తున చేరిపోయారు. సోమ వారం గాంధీభవన్‌లో ఆనంద్‌గౌడ్‌ను టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీలో చేర్చుకున్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రాచరికాన్ని తలపించిన బిఆర్ఎస్ పాలన

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలన రాచరికాన్ని తలపించే విధంగా ప్రగతి భవన్ నుంచి పాలనను సాగించారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ 70రోజుల పాలనపై ప్రజలలో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ నియంతలా పాలించడంతోనే ప్రగతి భవన్ పేరు ప్రజాభవన్ గా మార్పుచేశామని కాంగ్రెస్ పాలనలో ఆనందం వ్యక్తం అవుతోందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు.70 రోజుల్లో మూడు శ్వేతపత్రాలు ఇచ్చామని అన్నారు. లక్షా 25వేల కోట్ల రూపాయలను కెసిఆర్ కాళేశ్వరంపై వెచ్చించినట్లు లెక్కలు చూపి కైంకర్యం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును వారు దుర్వినియోగం చేశారు.మేడిగడ్డ అన్నరం బ్యారేజిలు ఆగమయ్యాయని చెప్పారు.కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని ఆయనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకం నిర్మాణాలు చేశారని దుయ్యబట్టారు. రెండు నెలలో 30వేల ఉద్యోగాలు ఉచ్చామని ఏడాదిలో మరో లక్షా 70వేల ఉద్యోగాలు ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకొట్టామని తెలిపారు. దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని గులాబినేతలపై మండిపడ్డారు. కెసిఆర్ ఖజానా పూర్తిగా ఖాళీ చేశారని విమర్శించారు. జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలు పసలేని మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.శ్వేతపత్రాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రజలు కోరుకునే విధంగా అవినీతిని బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా బయట ఉండరని జైలుకు పోతారని హెచ్చరించారు. అధికారులు కూడా కెసిఆర్ కుటుంబం చెప్పినట్లుగా పనులు చేశారని అన్నారు. వాళ్ల కూడా లోపలికి పోవాల్సిందేనని హెచ్చరించారు.

# 12.31 లక్షల టన్నుల పత్తి సేకరణ

## నియంత్రణలోనే సిసిఐ కొనుగోలు చేసే పత్తి ధరలు

## సిసిఐ చీఫ్ ఎండికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో 285 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 5,36,292మంది రైతుల వద్ద 12.31లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించిందని వ్యవసాయశాఖ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సోమవారం సిసిఐ చీఫ్‌మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో మార్కెట్‌లో ప్రభుత్వరంగసంస్థలు కొనుగోలు చేస్తేనే పోటీ ఏర్పడుతుందని ఫలితంగా వ్యాపారులు సిండికేట్ అయి ధరను తగ్గించలేరని ఆయన పేర్కొన్నారు. రైతుకు లాభం జరగడానికి ధరలు నియంత్రణలో ఉండటానికి సిసిఐ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం యథావిధిగా నడపాలని కోరారు.

సిసిసి రూ8569.13 కోట్లు విలువగల పత్తిని కొనుగోలుచేశారని తెలిపారు. ట్రేడర్లు మాత్రమ 4.97 లక్షల మెట్రిక్‌లన్నుల సేకరించారని కోరారు. పత్తి మూడోపికింగ్ కొన్నిజిల్లాలో జరుగతుందని దాదాపు 71లక్షల క్వింటాళ్లు మార్కెట్‌కు అమ్మకానికి రాగలదని ఆయన తెలిపారు. ప్రపంచమార్కెట్‌లో పత్తి కి డిమాండ్ పెరుగుతన్నదని నిరాటకంగా వేగంగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. సిసిఐ కనీసం నాణ్యతా ప్రమాణాలు ఉన్న పత్తినైనా తీసుకోవాలని సూచించారు. స్టేపుల్ లెంత్31ఎంఎం తెలంగాణలోని పత్తికి వస్తుందని ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్‌తో ఉందని ఆయన తెలిపారు. కాటన్‌కార్పొరేనషన్ ఇండియా ఇప్పటికే ఇస్తున్న సాంకేతిక సహాయం కారణంగా 44.92లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని ఆయన తెలిపారు. 25.02 లక్షల మెట్రిక్‌టన్నుల పత్తిదిగుబడది ఈయేడాది రాగలదని ఆయన తెలిపారు.

# మార్చి 14 నుంచి పిఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## మార్చి 12న నోటిఫికేషన్ జారీ

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించి ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్(పీఈసెట్)-2024కి సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను మార్చి 14ను స్వీకరించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. పీఈసెట్-2024 కమిటీ మొదటి సమావేశం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సోమారం జరిగింది. ఈ సమావేశంలో పీఈసెట్-2024 షెడ్యూల్‌ను విడుదల చేశారు. పీఈసెట్ దరఖాస్తులను మార్చి 14 నుంచి మే 15 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 31 వరకు స్వీకరించనున్నారు. పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# రైతుల పాలిట శత్రువుగా మారిన మోడీ

## సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలన కొనసాగించారని, ప్రధాని నరేంద్రమోడీ రైతులపాలిట శత్రువుగా మారి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆరోపించారు. శివాజీ 394వ జయంతిని పురస్కరించుకుని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన శివాజీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 400 యేళ్ల క్రితం రైతుల సంక్షేమం కోసం శివాజీ అనేక సంస్కరణలను ఆయన పాలనలో తీసుకువచ్చారని తన రాజ్యంలోని రైతులను నేరుగా పిలిపించుకుని వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని భూస్వామ్య భయంకర వ్యవస్థ కొనసాగిస్తున్న పద్ధతు లను తొలగించి నూతన రెవెన్యూ వ్యవస్థను నెల కొల్పారన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తానని పార్లమెంట్‌లో ప్రగల్భాలు పలికిన మోడీ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. హక్కులను సాధించుకోవడానికి రైతులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.ఎస్.బోస్, ఎస్.ఛాయాదేవి, స్టాలిన్, నిర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


ఛత్రపతి శివాజీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించిన డా.కె.నారాయణ

# ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌ది మోసపూరిత వైఖరి

## సికిందరాబాద్ నుంచి కిషన్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అంశంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ లవి మోసపూరిత వైఖరి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ లోని యూనివర్శిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ఆడిటోరియంలో హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ మరియూ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నరసింహ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు,ఉపకులాల ప్రజలు 30ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని,ఈ పోరాటం ఫలించే రోజు అతి సమీపంలో ఉందన్నారు. సమస్య పరిష్కారం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తరుపున ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లో నిర్వహించిన విశ్వరూప మహాసభలో ఇచ్చిన హామీకి అనుగుణంగానే ఎస్సీ వర్గీకరణ మీద కమిటీని ఏర్పాటు చేసి చట్టబద్దత ప్రక్రియను వేగవంతంగా ముందుకు నడిపిస్తున్నారని అన్నారు.ఇటీవల సుప్రీంకోర్టులో జరిగిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం జరిపిన విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అను కూలంగా వాదనలు వినిపించడం మాదిగల్లో ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. సుప్రీంకోర్టు నుండి మాదిగల జీవితాల్లో వెలుగులు నింపే తీర్పు రావాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగ ఉప కులాల ప్రజల్లో నెలకొని ఉన్న పేదరికం తొలగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన పథకాలు రూపొందించే విధంగా చర్చలు జరపడం జరుగుతుందని ఆయన తెలియజేసారు. ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసికెళ్లడంలో కీలక భూమిక పోషించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉంటున్నారని, ఆయనను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవడం తమపైన ఉన్న బాధ్యత అని ఆయన గుర్తు చేసారు. రేపటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ సోమశేఖర్ మాదిగ,ఎంఎస్‌పి జాతీయ నాయకులు రాగాటి సత్యం మాదిగ,బుర్ర భిక్షపతి మాదిగ,బుర్రి సతీష్ మాదిగ,కొమ్ముశేఖర్ మాదిగ,డప్పు మల్లిఖార్జున్ మాదిగ, అరుణ్ మాదిగ, శ్యాంసన్‌రాజు మాదిగ,వివిఎస్ రాజు మాదిగ,సుజాత మాదిగ, కృష్ణమాదిగ, ఆదిత్యమాదిగ, రాజు యాదవ్, సుధాకర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సికింద్రాబాద్ పీజీ కళాశాల విద్యార్థి దావు ఆదిత్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సికిందరాబాద్ పిజి కళాశాల ఆడిటోరియంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

# 'భ్రమయుగం'ను తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

లెజెండరీ యాక్టర్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో సైకలాజికల్ హారర్–థ్రిల్లర్ చిత్రంగా బ్లాక్‌అండ్ వైట్‌లో రూపొందించిన మలయాళ బ్లాక్‌బస్టర్ చిత్రం 'భ్రమయుగం' తెలుగులో ప్రతిష్టాత్మక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఫిబ్రవరి 23న విడుదల కానుంది.. కొందరు నటులు తమ నటనా నైపుణ్యంతో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకుంటారు.. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి అటువంటి లెజండరీ నటుడే. ఆయన నటించిన సినిమా వస్తుందంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు.. మమ్ముట్టి రాజా చిత్రం భ్రమయుగం కూడ అలాగే అందరి దృష్టిని ఆకర్షించింది.. నైట్ షిఫ్ట్



స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ పతాకాలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మించారు.. ఈచిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. సినిమా యొక్క వైవిధ్యమైన కథాంశానికి, ఇందులోని మమ్ముట్టి అద్భుతమైన నటనను ప్రేక్షకులు, విమర్శకులు నుంచి ప్రశంసలు కురిశాయి. మమ్ముట్టితో పాటు అర్జున్‌అశోకన్, సిద్ధార్ధ్ భరతన్, అమల్డా లిజ్ వంటి నటీనటులు కూడ అద్భుతంగా నటించి మెప్పించిన చిత్రమిది.. ప్రేక్షకులకు వెండితెరపై ఓ కొత్త అనుభూతిని అందిస్తోంది.. సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలోని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ అద్భుతమైన చిత్రాన్ని తెలుగుప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకుంది.. తెలుగు వెర్షన్‌ను ఫిబ్రవరి 23న విడుదల చేస్తోంది.

# పాన్‌ఇండియా చిత్రంగా వస్తున్న 'రికార్డ్ బ్రేక్'

ప్రతి భారతీయుడు కచ్చితంగా చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరిస్తూ వస్తున్న చిత్రం రికార్డ్‌బ్రేక్... ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్,టీజర్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథులుగా ప్రముఖ దర్శకుడు అజయ్‌కుమార్ గ్లింప్స్‌ను, టీజర్‌ను నిర్మాత రామసత్యనారాయణ, ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్



సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ లాంచ్ చేశారుఏ. తిరుపతి డిస్ట్రిబ్యూటర్ రామకృష్ణ, ఆర్టిస్టు నాగార్జున, నిహార్ కపూర్, రద్ధఇస్తాకర్, సత్యకృష్ణ, సంజన, సోనియా, కథా రచయిత అంగిరెడ్డి శ్రీనివాస్, మ్యూజిక్‌డైరెక్టర్ సాలు వర్గీస్ పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, దివంగత చలపతిరావుగారు మొదటిరోజు నుంచి సినిమా కోసం నాతోపాటు నిలబడ్డారని అన్నారు. ఆయన డబ్బింగ్ చివరలో చెప్పారన్నారు. సినిమా చూసి బయటకు వస్తూ ఆయన చెప్పిన మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు.. ఈసినిమా ఇంత చక్కగా రావటానికి నాలోసగభాగం అయిన నా దర్శకుడు అజయ్‌కే దక్కుతుందన్నారు. సినిమాలో హీరో అంటూ ఎవరూ ఉండరని, ఈసినిమాకు మెయిన్ హీరోలు ఆర్ట్‌డైరెక్టర్, ఫైట్‌మాస్టర్, సంగీత దర్శకుడు అన్నారు. సాయి వర్గీస్ మంచి సంగీతం ఇంచ్చారన్నారు.. కార్యక్రమంలో సత్యకృష్ణ,సంజన తదితరులు మాట్లాడారు.

# కీరవాణిచే 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిస్టార్‌లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా త్వరలో విడుదలకు రెడీ అవుతోంది.. సోమవారం ఈసినిమా నుంచి కాలం సూపుల గాలంలా.. లిరికల్ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు, 'ఆస్కార్' విజేత ఎంఎం కీరవాణి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ పాటకు గోరేటివెంకన్న సాహిత్యం అందించగా, రామ్ మిర్యాల పాడారన్నారు.. స్నేహితుడు అరుణ్ చిలువేరు సంగీతం అందించారని తెలిపారు. ఆల్‌ది బెస్ట్ అరుణ్ అండ్ టీం అని అన్నారు. చైతన్యరావు హీరోగా కుమారస్వామి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి షరతులు పెట్టకుండా ప్రేక్షకులు చూసి విజయవంతం చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. చైతన్యరావుమాట్లాడుతూ,అందరూ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, దర్శకుడు కుమారస్వామి తదితరులు మాట్లాడారు.






# ఉచిత నేత్ర వైద్యశిబిరం

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్, ఫెస్టివల్స్ ఫర్ జాయ్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిసనతన్న ఉచిత నేత్ర వైద్యశిబిరంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ యూసఫ్‌గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈశిబిరంలో తెలుగు సినీ, టీవి అసోసియేషన్‌సభ్యులు పాల్గొన్నారు. 10 రోజులుపాటు ఇక్కడ వందలాది మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేసి చిక్సితలు నిర్వహించనున్నారు.. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, మా



అసోసియేషన్ ద్వారా అమెరికాలో సేవాకార్యకమాలు చేస్తున్నామన్నారు. యుఎస్‌లో ఉన్న తెలుగు అసోసియేషన్స్‌లో అతి తక్కువ టైమ్‌లో ఎక్కువ మందికి చేరువైన సంస్థ అన్నారు. మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ 3వేల మంది సభ్యులతో ప్రారంభిం చామని, అక్కడ అనేక రాష్ట్రాల్లో చారిటీ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎక్కువ ఆర్భాటాలకు పోకుండా వీలైనంత మందికి సేవ చేయలాని అనుకుంటున్నామని తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరంను పది రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సుమ కనకాల, తెలుగు సినీ, టీవి ఫెడరేషన్ అధ్యక్షుడు రాకేశ్ తదితరులు మాట్లాడారు.

# 'హద్దు లేదురా' అలరిస్తుంది: ఆశిష్ గాంధీ

ఆశిష్‌గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం హద్దు లేదురా.. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్లపై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు. రావి మోహన్‌రావు సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హీరో ఆశిష్ గాంధీ మాట్లాడారు..నేను నటించిన నాటకం టీజర్ ఇక్కడే లాంచ్ అయ్యిందన్నారు.. అది చాలా మంచి హిట్ అయ్యిందన్నారు. అలాగే హద్దు లేదురా సినిమా కూడ పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. మా సినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుం



దన్నారు.. నాటకం తర్వాత నేను విన్న కథ హద్దులేదురా అని అన్నారు. అప్పటి నుంచి దర్శకుడు, నేను స్నేహితుల్లా ట్రావెల్ చేస్తున్నామన్నారు.. నిర్మాత వీరేష్ చాలా సపోర్ట్‌చేశారన్నారు. అశోక్ వర్ష, హ్రితిక అందరూ అద్భుతంగా నటించారని అనాననరు. రాంబాబు మంచి సాహిత్యం అందించారని తెలిపారు. దర్శకుడు రాజశేఖర్‌రావి మాట్లాడుతూ, కృష్ణార్జునులు స్నేహంగా ఉంటూ వారి సమస్యలను ఎలా పరిష్కరించారో ఈ జనరేషన్‌లో ఇద్దరు ఫ్రెండ్స్ కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యలను ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కు కనెక్ట్ అయ్యేలా చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని తెలిపారు. అన్ని ఏజ్ గ్రూప్‌లవారికి ఇది నచ్చుతుందని అన్నారు. కమల్ కుమార్‌గారు అద్భుతమైన అయిదు పాటలు రాశారని, అయన నేడు మన మధ్య లేకపోవటం చాలా బాధాకరం అని అన్నారు. త్వరలోనే పాటలను విడుదల చేస్తామన్నారు. క్లైమాక్స్ చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. ప్రేక్షకులు, కంటెంట్‌ను నమ్ముకుని ఈ సినిమా చేశామన్నారు. హీరో రోహిత్, హీరోయిన్ హ్రితిక తదితరులు మాట్లాడారు.

## అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా విద్యార్థులకు

# 'కాశీనాధుని విశ్వనాధ్ అవార్డు' ప్రకటన


'కళాతపస్వి' కాశీనాధుని విశ్వనాధ్ గౌరవప్రదమైన వారసత్వాన్ని పురస్కరించుకుని, అక్కినేని నాగేశ్వరరావుతో ఆయనకు అనుబంధాన్ని స్మరించుకుంటూ, విశ్వనాధ్ కుమారుడు కె.నాగేంద్ర నాధ్,ఆయన కుటుంబసభ్యులతో కలిసి ప్రతిష్టాత్మక వార్షిక కాశీనాధుని విశ్వనాధ్ అవార్డును ప్రకటించారు.. ప్రభావవంతమైన, అర్ధవంతమైన సినిమాను రూపొందించటానికి స్ఫూర్తిని ఇచ్చే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఈ అవార్డును అందిస్తున్నారు. పరిశ్రమ ప్రముఖులచే నిర్దేశించబడిన ఉన్న ప్రమాణాలను ప్రతిబింభిస్తూ, సౌండ్ డిజైన్, డైరెక్షన్ రంగాల్లో అసాధారణమైన నైపుణ్యాన్ని ప్రదర్శించే ఇద్దరు విద్యార్థులను సత్కరిస్తున్నారు. ప్రతి ఏటా ఈ అవార్డు ద్వారా ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25వేలు



(మొత్తం యాభైవేలు) అందజేస్తారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లోని అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం వద్ద అక్కినేని నాగార్జున, అమలతో విశ్వనాధ్ కుమారుడు నాగేంద్ర, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు ప్రణవ్ కలిశాను.. విద్యార్థులకు ప్రపంచ స్థాయి సౌక ర్యాలు, అధ్యాపకులు, విద్యను అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్, అండ్ మీడియాకు 2011లో అక్కినేని నాగేశ్వరరావు, అక్కినేని కుటుంబం స్థాపించారు.. ఇపుడు ఒక దశాబ్దానికి పైగా కాలేజ్ ఫిల్మ్ ఎడ్యుకేషన్‌లో ముందంజలో ఉంది.. నెక్ట్స్ జనరేషన్ ఫిల్మ్ మేకర్స్‌ను అందిస్తోంది.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'కలియుగం పట్టణం' బిజీ

టాలీవుడ్‌న యంగ్ మేకర్స్ వండర్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. కొత్త దర్శకులు భిన్న కథలు, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలను తీస్తూ విజయాలు అందుకుంటున్నారు.. కొత్తతరహా చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి తరుణంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వరనయంలో విశ్వ కార్తీక్, ఆయూషి సటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణం. అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది.. కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుంటున్నారు.. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు ఈ మూవీలో చిత్ర శుక్లా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక,నిర్మాతలు ఈచిత్రాన్ని రూపొందించారు.. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. కడప జిల్లాలోనే షూటింగ్ పూర్తచేశారు. 45 రోజులపాటు సినిమా షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తిచేశామని,అందుకు సహకరించిన యూనిట్‌కు థాంక్స్ అని నిర్మాత తెలి పారు. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. అజయ్ అరపాడ సంగీతం అందిస్తున్నారు.




# నటుడు 'పులికొండ'కు గౌరవ డాక్టరేట్

నటుడిగా, ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్‌గా, నిర్మాతగా గత 20 సంవత్సరాల నుంచి తన సేవలందిస్తూ అనేక ఆటుపోట్లను తట్టుకుని సమాజసేన చేస్తూ పులికొండ కోటేశ్వరరావు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఈ డాక్ట రేట్‌ను రీసెంట్‌గా ఆయనకు ప్రదానం చేసింది.. పులికొండ కోటేశ్వరరావు మాజీ సిఎం కొణిజేటి రోశయ్యకు అత్యంత సన్నిహితుడు కావటం విశేషం.. ఈసందర్భంగా పలువురు సినీప్రముఖులు కోటేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.




# 'పారిజాత పర్వం'

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్‌కామెడీ ఎంటర్‌టైనర్ పారిజాత పర్వం... ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, కాన్సెప్ట్ పోస్టర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ నింగి నుంచి జారే.. పాటను విడుదల చేశారు. కంపోజర్ రీ ఈ పాటను క్యాచీ మెలోడీగా అద్భుతంగా స్వరపరిచారు. కిట్లు విస్సాప్రగడ ఆకట్టుకునే సాహిత్యం అందించిన ఈ పాటను హరిచరణ్, లిప్సిక చాలా ప్లజెంట్‌గా ఆలపించారు. ఈపాటలో చైతన్యరావు, మాళవిక సతీశన్ కెమిస్ట్రీ మెస్మరైజింగ్‌గా ఉంది.. ఈచిత్రానికి అనంతసాయి సహనిర్మాత..



# 'ఒక పథకం ప్రకారం' రెడీ

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్లపై సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్, శృతి సోది హీరో,హీరోయిన్లుగా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'.. వినోదన విజయన్, గార్లపాటి రమేష్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రాన్ని మార్చిలో థియేటర్ విడులద చేయనున్నట్టు ప్రకటించారు.. ఈసందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడారు.. విభిన్నమైన కథాంశంతో ఈసినిమా ఉంటుందన్నారు. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరమ్ శంకర్ భిన్నమైన , పవర్‌ఫుల్ అడ్వకేట్ పాత్రలో కన్పిస్తారన్నారు.. సముద్రఖని పోలీసు ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్టు తెలిపారు..



# 'ఈమె' అందమైన అబద్ధం !



ఈ అమ్మాయి భారతీయత ఉట్టిపడుతూ చక్కగా ఉంది కదా! పేరు నయన. స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ, స్థిరపడిందేమో ముంబయిలో సోషల్ మీడియాలో ఉన్న చాలామందికి ఈమె సుపరిచితమే! బ్యూటీ, కేశాలంకరణ,డ్రెస్ స్టైలింగ్ చిట్కాలెన్నో చెబుతుంది. ట్రెండింగ్ పాటలకు నయన వేసే నృత్యాలకు ఆమె అభిమానులు ఫిదా అవుతుంటారు. ఆ ఫాలోయింగ్ చూసే.. ఎన్నో సంస్థలూ ఆమెను ప్రకటనల కోసం సంప్రదిస్తున్నాయి. ఆ షూట్‌ల ఫొటోలను కూడా పంచుకుంటుంది. అయితే ఆమె నిజం మాత్రం కాదు. ఆశ్చర్యపోతున్నారా? నయన ఓ అందమైన అబద్ధం మరి, కృత్రిమమేధతో సృష్టించిన మాయే తను. అవతార్ మెటా ల్యాబ్స్ సంస్థ ఈమెను రూపొందించింది. రూపురేకలు, మాట్లాడే తీరు, నడక అన్నీ అచ్చుగుద్దినట్లూ మనలాగే ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో బ్రాండ్లకు ప్రచారం కల్పించడం, అభిమానులతో మాట్లాడటం వగైరా చేసేస్తుంది. సాంకేతిక పరిభాషలో 'వర్చువల్ ఇన్‌ఫ్లుయెన్సర్' అంటారు. మామూలు ఇన్‌ఫ్లుయెన్సర్లలాగే ఫొటోలు, వీడియాలు సోషల్‌మీడియాలో పంచుకుంటుంది. భారత్‌లో తొలి వర్చువల్ ఇన్‌ఫ్లుయెన్సర్ తను. 'నయనా అవతార్'గా ఇన్‌స్టాలోకి అడుగుపెట్టి లక్షన్నరకుపైగా ఫాలోయర్లను సంపాదించుకుంది. నైకా, ప్యూమా వంటి పెద్ద సంస్థలతో పనిచేసింది కూడా. తాజాగా శోభితా ధూళిపాళ్ల, సయామీ ఖేర్, హన్సిక, ఈషా, నర్గిస్ ఫక్రి వంటి టాలీవుడ్, బాలీవుడ్ తారలే కాదు స్పోర్ట్స్, ఇతర ప్రముఖుల ఇంటర్వ్యూలను చేస్తోంది మన నయన. వీటిని ఫిబ్రవరి నుంచి తన యూట్యూబ్ ఖాతాలో 'నయనాస్ అండ్ పాప్ డైరీస్' పేరుతో పంచుకోనుంది. దీనికి సంబంధించి చిన్న వీడియోను ఆన్‌లైన్‌లో షేర్ చేయగా.. అది కాస్తా వైరలైంది. దీంతో ఈమె గురించి ఆన్‌లైన్‌లో తెగ వెతికేస్తున్నారు. తీరా మాయ అని తెలిసి.. ఆశ్చర్యపోతున్నారు. ఈమెను చూశాక మీకేం అనిపించింది మరి? ▫

# అమ్మాయిలకు క్రీడా పాఠాలు నేర్పుతూ..

**ఆటల్ని ఎంచుకుంటానంటే ఈ అమ్మాయి పూర్తిగా చెడి పోయిందం'టూ దురుసుగా మాట్లాడారు. రెజ్లింగ్‌లోకొచ్చాక 'మగరాయుడిలా ఆడపిల్ల కుస్తీ పట్టడమేంట'ని నిందించారు. ఇన్ని మాటలు పడ్డాక ఇక వెనకడుగు వేయకూడదనుకుంది బబితా నగర్. తాను ఎంచుకున్న క్రీడల్లో రాణించి. తనను విమర్శించిన వాళ్ల నోళ్లు మూయించాలనుకుంది. అన్నంత పనీ చేయడమే కాదు.. పోలీస్ ఉద్యోగమూ సంపాదించింది. ఇప్పుడు వందలాది మంది అమ్మాయిలకూ నక్రీడా పాఠాలు నేర్పుతూ.. పోలీసు ఉద్యోగాల వేటలో వారి మార్గాన్ని సుగమనం చేస్తోంది. ఒకప్పుడు విమర్శిం చిన వాళ్లే ఇప్పుడు 'బబితలా రాణించాలం'టూ తమ కూతుళ్లను ప్రోత్సహిస్తున్నారని చెబుతోన్న ఈ రెజ్లర్ కాప్ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..**

ఉత్తరప్రదేశ్‌లోని సదుల్లాపూర్ గ్రామంలో పుట్టి పెరిగింది బబిత. అక్కడ ఆడపిల్లలపై ఆంక్షలు ఎక్కువ. ఆడపిల్ల గడపదాటి బయటికి వెళ్తే తప్పు పట్టేవారు. అక్కడి ఓ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన ఆమె చిన్న వయసు నుంచే ఆటలపై మక్కువ చూపేది. ఈ ఆసక్తితోనే స్కూల్లో ఆటల పోటీల్లో, ఇతర క్రీడా పోటీల్లో పాల్గొన్నప్పుడల్లా ' ఈ అమ్మాయి బొత్తిగా చెడి పోయింది'.. అంటూ గ్రామస్థులు ఆమెను నిందించేవారు.

**టామ్‌బాయ్.. మల్టీ ట్యాలెంటెడ్**

ఆడపిల్లే అయినా టామ్‌బాయ్‌లా పెరిగింది బబిత. ఎప్పుడూ అబ్బాయిలా దుస్తులు ధరించేది. తన తండ్రికి వ్యవసాయంలో సహాయం చేసేది. బైక్, కార్, ట్రాక్టర్..ఇలా అన్ని రకాల వాహనాలు నడపడం నేర్చుకుంది. ఇలా బబిత ఉత్సుకతను చూసి తన తల్లిదండ్రులు, తోబుట్టువులు ఆమెను అన్ని విషయాల్లో ప్రోత్సహించేవారు. రెండో తరగతిలో ఉన్నప్పుడే ఓ ఆటల పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచిన బబితలోని ఆసక్తిని గుర్తించిన ఆమె తండ్రి ఆమెను ఈ దిశగా ప్రోత్సహించారు. నలుగురూ ఏమనుకున్నా పట్టించుకోకుండా రాణించేలా ఆమె వెన్నుతట్టేవారు. మా ఊళ్లో అమ్మాయిల గడప దాటకూడదన్నది నియమం. ఇలాంటి కట్టుబాట్లను, నలుగురు అనే మాటల్ని కాదని నాన్న నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. అలా 1998లో రెజ్లింగ్ క్రీడను ఎంచుకున్నా. ప్రాక్టీస్ కోసం రోజూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంకు వెళ్లేదాన్ని. బస్ మిస్సయినా, ట్రెయిన్ వెళ్లిపోయినా నడకే శరణ్యం. అలా నేను పడ్డ కష్టానికి ప్రతిఫలం త్వరలోనే దక్కడం ప్రారంభమైంది. రాష్ట్ర , జాతీయ స్థాయి క్యాంపుల్లో అంటూనే పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. బోలెడన్ని పతకాలూ వరించాయి. ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో లెక్కలేనన్ని పతకాలు సొంతం చేసుకున్నా. అయితే కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకం, మరో అంతర్జాతీయ పోటీల్లో పసిడి పతకం నా ఉనికిని నిలబెట్టాయి.. అంది బబిత.



**వారి కోసం.. స్పోర్ట్స్ అకాడమీ .....**

ఓవైపు రెజ్లర్‌గా రాణిస్తూనే.. మరోవైపు పోలీసు ఉద్యోగమూ సంపాదించిన బబితను చూసి ఎంతగానో మురిసిపోయారు ఆమె తల్లిదండ్రులు. అయితే కొన్నేళ్లకే క్యాన్సర్ కారణంగా ఆమె తండ్రి ఆపై అనారోగ్యం వల్ల తల్లి.. ఇద్దరూ ఏడాది వ్యవధిలోనే ఈ లోకాన్ని వీడారు. దీంతో ఒకింత డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిన ఆమె. ఓ సందర్భంలో నాన్న చెప్పిన మంచి మాటలు గుర్తు చేసుకొని తిరిగి తన లక్ష్యంపై దృష్టి పెట్టగలిగానంటోంది. మనం ఎదిగితే సరిపోదు. మన చుట్టూ ఉన్న వాళ్లకు ఎదిగేందుకు తోడ్పాటు నందించాలని నాన్న ఎప్పుడూ నాతో చెబుతుండేవారు. ముఖ్యంగా అమ్మాయిల ఉన్నతిని కోరుకునేవారు. అమ్మానాన్నల్ని కోల్పోయి ఒంటరితనంతో బాధపడుతోన్న నాకు నాన్న మాటలు గుర్తొచ్చాయి. ఆ సమయంలో అవే నాకు మార్గనిర్దేశనం చేశాయి. ఈ క్రమంలోనే 2005లో నోయిడాలో 'బబితా నగర్ స్పోర్ట్స్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించా. మొదట అమ్మాయిల్లో ఫిట్‌నెస్ సామర్థ్యాల్ని పెంచడానికి ఓ రన్నింగ్ క్యాంపెయిన్‌ని ఏర్పాటుచేశా. అయితే ఇందులో పాల్గొన్న అమ్మాయిల్ని చాలామంది తమ మాటలు, చేతలతో నిరుత్సాహ పరచాలని చూసే వారు. అలాంటి వాళ్లకు దూరంగా ఉంచాలనే నా అకాడమీ అన్ని నరకాల సౌలభ్యా లతో తీర్చిదిద్దా.. అంటూ చెప్పు కొచ్చింది బబిత.

**నన్నే స్ఫూర్తిగా చూపిస్తున్నారు...** తన సొంత డబ్బుతో అకాడమీని తీర్చిదిద్దిన బబిత..ఆటలంటే ఆసక్తి ఉన్న అమ్మాయిలకు ఉచితంగానే ఆయా క్రీడల్లో శిక్షణనిస్తోంది. ఇన్నేళ్లలో సుమారు 500 మందికి పైగా ఆటల్లో శిక్షణ పొందగా..వారిలో 400 మంది అమ్మాయిలు ఢిల్లీ పోలీస్, ఉత్తరప్రదేశ్ పోలీస్ విభాగాల్లో, ఆర్‌పిఎఫ్ దళాల్లో ఉద్యోగం సంపాదించారు. పోలీసు ఉద్యోగాలకు ఆటల్లో రాణించడం కూడా ముఖ్యమే! ఈ క్రమంలోనే అమ్మాయిలకు ఫిట్‌నెస్ పాఠాలతో పాటు, ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా. ఇక ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది ప్రతి ప్లేయర్ కల. తగిన సౌకర్యాలు లేక నేనూ ఒలింపిక్స్‌కి వెళ్లలేకపోయా. అందుకే తోటి అమ్మాయిల కల నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నా. ఆఫీస్ పని వేళలు మినహాయించి ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు నా అకాడమీలో శిక్షణ అందిస్తున్నా. మొదట్లో అందరూ అమ్మాయిలే నా ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చేవారు. కానీ ఇప్పుడు అబ్బాయిలూ శిక్షణ కోసం వస్తున్నారు. ఒకప్పుడు నేను నక్రీడల్లోకి వస్తానంటే విమర్శించే వారే. ఇప్పుడు 'బబితా రాణించాల'ని వాళ్ల కూతుళ్లకు చెప్పి నా అకాడమీకి పంపించడం సంతోషంగా ఉంది. అంటోంది రెజ్లింగ్ క్వీన్. ▫



# చిన్నారుల స్నేహం ..

**కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి.**

✦ తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది.

✦ క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి.



కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది.

✦. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయతిననంచమని చెప్పాలి.

✦. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది. ▫

## చెలి చిట్కా

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్ధన చేసి స్నానం చేయండి. ▫

# వెన్నతో ఇన్ని ఉపయోగాలా?

**వివిధ రకాల ఆహారపదార్థాలకు రుచిని అందించడానికి మనం వెన్నను ఉపయోగిస్తాం. అయితే కేవలం ఆహార పదార్థాల్లో వాడడానికే కాదు.. దైనందిన జీవితంలో వెన్న వల్ల ఇతరత్రా ఉపయోగాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం .**



✦ చాలా సందర్భాల్లో తలుపు వేస్తున్నప్పుడు తీస్తున్నప్పుడు కిర్ర్.. మనే శబ్దం వస్తూ ఉంటుంది. దీన్ని పోగొట్టడానికి కొద్దిగా బటర్‌ని మడత బందులకు రాస్తే.. ఇక శబ్దం రాకుండా ఉంటుంది.

✦ ప్లాస్టిక్ వస్తువులపై అయిన మరకలు వదలగొట్టాలంటే కష్టమే. ఇలాంటి సందర్భాల్లో బటర్‌ని ఉపయోగిస్తే వాటిని చాలా సులభంగా పోగొట్టచ్చు. దీనికోసం మరక ఏర్పడిన చోట కొద్దిగా వెన్న రాసి 20-40 నిమిషాల పాటు అలాగే ఉంచేయాలి. ఆ తర్వాత వస్త్రంతో తుడిచేస్తే మరక వదిలిపోతుంది.

✦. చేపలు శుభ్రం చేసిన తర్వాత వాటిని ఉంచిన పాత్రల నుంచి వచ్చే నీచు వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటప్పుడు వాసన వచ్చే పాత్రలను కొద్దిగా వెన్నతో తోమాలి. ఆ తర్వాత సబ్బు ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే పాత్రల నుంచి నీచు వాసన రాకుండా ఉంటుంది.

✦ రోజూ రాత్రి నిద్రపోయే ముందు గోళ్లకు కొద్దిగా బటర్ రాసుకుంటే అవి ఆరోగ్యంగా పెరుగు తాయి.

✦ అందం విషయంలోనూ వెన్న చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఇది పొడిబారిన చర్మాన్ని తిరిగి తేమగా మారుస్తుంది.



దీనికోసం కొద్దిగా బటర్‌ని చర్మానికి రాసుకొని తేలికపాటి సబ్బుతో రుద్ది శుభ్రం చేసుకోవాలి.

✦. కొన్ని కొన్ని సందర్భాల్లో వేలికి ఉన్న ఉంగరాలు బిగుతుగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు ఆయా వేళ్లకు కొద్దిగా వెన్న రాసి తీస్తే ఉంగరాలు సులభంగా వచ్చేస్తాయి.

✦ సగం కోసిన ఉల్లిపాయలు పాడవకుండా ఉండాలంటే దానిపై కొద్దిగా వెన్నని రాయాలి. ఇలా చేస్తే ఉల్లిపాయ వాడిపోదు.. ఘాటు కోల్పోదు. ✦ చెక్క వస్తువులపె ఏర్పడిన నీటి మరకలు తొలగించడానికి రాత్రి సమయంలో కొద్దిగా వెన్న రాసి

# ఆ నలుపు మాయం !

తరచూ ఎంత శుభ్రం చేసుకున్నా చంకల్లో నలుపుదనం ఏర్పడ టానికి అవకాశాలు ఉంటాయి. అలాగని దానివల్ల అంతగా సతమతమై పోవాల్సిన పని లేదు. ఆ నలుపుని తరిమికొట్టే ప్రత్యామ్నాయాలు మన ఇంట్లోనే ఉన్నాయి.



●. ఒక గిన్నెలో రెండు చెంచా బ్రౌన్ షుగర్ లేదా మామూలు చక్కె వేసి అందులో ఒక నిమ్మచెక్కను పిండి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని అండర్ ఆర్మ్స్‌కు అప్లై చేసి పది నిమిసాల పాటు ఆరనివ్వాలి. అలా పూర్తిగా ఆరాక రెండు నిమిషాల పాటు నెమ్మదిగా రుద్ది ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసు కుంటే సరి. చక్కెర మంచి స్క్రబ్‌లా పనిచేసి నలుపును తగ్గిస్తుంది. నిమ్మరసం అక్కడ పేరుకుపోయిన బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది. చెమట వల్ల దుర్వాసన రాకుండా నివారిస్తుంది.

నిమ్మరసం అక్కడ పేరుకు పోయిన బ్యాక్టీరియాను నిర్మూలిస్తుంది. చెమట వల్ల దుర్వాసన రాకుండా నివారిస్తుంది.

●. కీరా ముక్కలను సన్నగా కట్ చేసి నల్లగా ఉన్న ప్రాంతంలో ఐదు నిమిషాల పాటు రుద్దాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరి. తక్షణ ఫలితం రావాలంటే రోజూ స్నానానికి వెళ్లేముందు కీరా ముకనకలతో ఆ ప్రాంతంలో క్రమం తప్పకుండా రుద్దుకుంటే సరిపోతుంది.

●. కొన్ని నీళ్లలో బంగాళదుంప ముక్కలను వేసి ఒక రెండు నిమిషాలు నానివ్వాలి. ఇప్పుడు ఈ ముక్కలతో చంకల్లో నల్లగా ఉన్న ప్రాంతంలో రుద్దాలి. బంగాళదుంపలోని బ్లీచింగ్ ఏజెంట్స్ కారణంగా నలుపు తగ్గుముఖం పడుతుంది.

●.. గుప్పెడు వేపాకులు తీసుకుని వాటిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు అందులో ఒక చెంచా పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లగా ఉన్న ప్రాంతంలో రాసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. వేప, పసుపు.. ఈ రెండింటిలో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చంకల్లో ఏర్పడిన బ్యాక్టీరియా పూర్తిగా తగ్గడమే కాకుండా నలుపుదనం కూడా తగ్గిపోతుంది. ▫

# బ్లాక్ ఫుడ్స్ ఎంతో మంచివి !



**నలుపు, నీలం.. మొదలైన రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్‌గా చెప్పుకోవడం తెలిసిందే..** ఆంథోసయనిన్స్ అనే పిగ్మెంట్లు వీటిలో అధికంగా ఉంటాయట. వీటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయి. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు కూడా ఇదే కోవకు చెందుతాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గుర్తించి తెలుసుకుందాం..

**నల్ల దాక్ష...** పుల్లగా తియ్యతియ్యగా ఎంతో రుచిగా ఉండే నల్ల ద్రాక్ష పండ్లలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు.

✦ ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

✦ కొవ్వులు చాలా తక్కువగా ఉండం వల్ల బరువు తగ్గాలకునే వారు, గుండె జబ్బులున్న వారు వీటిని తీసుకోవచ్చు.

✦ వీటిని నేరుగానైనా తినచ్చు. సలాడ్స్, స్మూతీస్, జామ్స్.. రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చు.

**నల్ల నువ్వులు ...** నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసు కోవడం, వీటిని సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం బ్రెడ్ స్మూతీస్-సూప్స్ తయారీలో భాగం చేయడం.. ఇలా నల్ల నువ్వులను ఎన్నో రకాలుగా వాడచ్చు.



✦. రోజూ 2.5 గ్రాముల చొప్పున వీటిని తీసుకోవడంవల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యనాల్లో వెల్లడైంది.

✦. ఇక ఇందులో ఉండే కొన్ని సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు. వంటి సమస్యలు దరిచేరకుండా కాపాడతాయి.

✦. నల్ల నువ్వుల్లో విటమిన్ 'బి', జింక్, మెగ్నీషియం, కాపర్, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతాయి.

✦. ఎండ వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతో పాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు. ▫

# భక్తులు- భగవంతుడు

ఆధ్యాత్మికం



హనుమంతుడికి రాముడిపై అమితమైన భక్తి. నిరంతారం రామనామం స్మరిస్తుంటాడు. హనుమ గుండెని చీల్చి చూస్తే అక్కడ రాముడు ఉంటాడు. శివ భక్తుడైన గజాసరుడు శివుడిని తాన ఉదరంలో ఉండాలని కోరుతాడు. శివుడు అలాగేనని గజాసరుని ఉదరంలో ఉంటాడు. విష్ణువు గజాసురుని సంహరించి శివుడిని బయటకి తీసుకొస్తాడు. మరణించే సమయంలో గజాసురుడు నేను నా సన్నిధానంలో ఉంటు నిరంతరం నిన్ను చూస్తు ఉండాలని కోరుతాడు. శివుడు తాన కుమారుడైన వినాయకుడికి గజాసురుని శిరస్తు అమర్చి గజాసురుని కోరిక తీరుస్తాడు. వైకుంఠానికి విష్ణుసేవకి దూరమవుతారని సనక సనాంవదుల శాపానికి గురయిని జయ విజయులు విష్ణుసేవకి దూరమై ఉండలేమని తరుణోపాయం సూచించమని విష్ణువును కోరతారు. ఆరు జన్మల్లో నాకు మిత్రులై వైకుంఠానికి వస్తారా? లేక మూడు జన్మల్లో నాకు శత్రువులై వైకుంఠానికి వస్తారా అని శ్రీ మహ విష్ణువు వారిని అడుగుతాడు ఆరు జన్మలు చాల ఎక్కువని అంతాకాలం నిన్ను వైకుంఠాన్ని విడిచి ఉండలేమని మూడు జన్మల్లో నాకు శత్రువులమై వైకుంఠానికి వస్తామని అంటారు. వారే రామావతారంలో రావణ, కుంభకర్ణులు కృష్ణావతారంలో శిశుపాల వింతావక్రులు. ప్రహ్లాదుడు జపించే వారిని ద్వేషించే హిరాణ్యాక్ష. హిరణ్య కశపులుగ జన్మించారు. భగవంతుడిని విడిచి భక్తులు ఉండలేరు భగవంతుని సన్నిధానంలో ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటారు. భగవద్యానం చేయటం తప్ప వారికింకేమి తెలియదు. మన పురాణాల్లో ఇలాంటి భక్తులు ఎంతో మంది ఉన్నారు.

- మిధునం

# అది వారి వ్యక్తిగత సమస్య..

**ఈ రోజుల్లో వివిధ కారణాల వల్ల సంతానలేమి సమస్యను ఎదుర్కొంటున్న దంపతుల సంఖ్య పెరుగుతోంది. ఇది వారి వ్యక్తిగత సమస్య. ఈ విషయంలో ఇతరుల జోక్యం అనవసరం. కానీ,** కొంతమంది దీనికి సంబంధించి అడగకపోయినా సరే వివిధ రకాల సలహాలు ఇస్తూ వారిని ఇబ్బంది పెడుతుంటారు. ప్రత్యేకించి కొన్ని కుటుంబాల్లో ఇలాంటి వైఖరి ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఈ క్రమంలో ఇలాంటి విషయాల గురించి మాట్లాడే ముందు కొంచెం ఆలోచించి మాట్లాడాలని నిపుణుల సూచిస్తున్నారు.

**విశేషమా..!** పెళ్లి, ప్రెగ్నెన్సీ అనేవి వ్యక్తిగత అంశాలు. వీటి గురించి ఎవరికి వారు సొంత ప్రణాళికలు వేసుకుంటారు. కానీ ఇలాంటి అంశాల్లో వారి కంటే ఇతరులే ఎక్కువ ఆసిక్తి చూపిస్తూ పిల్లలకు సంబంధించి అనేక రకాల ప్రశ్నలు వేస్తుంటారు. ఈ సమస్యకు ఒత్తిడే ప్రధాన కారణం కాకపోవచ్చు. కానీ సంతానలేమితో



బాధపడుతోన్న వారికి ప్రశాంతంగా ఉండండి. ఆశించిన ఫలితం వస్తుంది అనే సలహా ఇస్తుంటారు కొంతమంది. అయితే ఇలాంటి సలహా వల్ల వారిలో మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. దానివల్ల ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సలహాలు ఇవ్వకపోవడం మంచిది.

**దత్తత తీసుకోవచ్చు కదా..!** పిల్లలు లేని వారికి ఈ సలహా చాలామంది నుంచి వస్తుంటుంది. సామాజిక స్పృహతో చూసినప్పుడు ఈ సలహా బాగానే ఉంటుంది. కానీ, పిల్లలు పుట్టలేదనే భావనను ఇది పూర్తిగా తుడిచేయలేదు. అలాగే సంతానలేమితో బాధపడుతోన్న తల్లిదండ్రులకు కూడా దత్తత తీసుకోవచ్చన్న విషయం తెలియకుండా ఉండదు. ఈ విషయం గురించి వారు అప్పటికే ఆలోచించి ఉండచ్చు. కాబట్టి, ఇలాంటి సలహాలతో వారి సమస్యను తిరిగి గుర్తు చేయద్దంటున్నారు నిపుణులు. ▫

విద్యా మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం



# ఒక లంఘనము దిశలో వికసిత్ భారత్

## మౌళిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఒక బహుమానం రూ. 13,300 కోట్ల మేరకు దేశంలోని విద్య మరియు నైపుణ్య రంగంలో

గౌరవ ప్రధాన మంత్రివర్యులు
**శ్రీ నరేంద్ర మోదీ**
ప్రారంభిస్తారు
రూ. 13,300 కోట్ల ప్రాజెక్టులను
దేశవ్యాప్తంగా
(25 కేంద్ర విద్యాలయాలు, 19 జవహర్ నవోదయ విద్యాలయాలు,
12 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 10 IITలు, 5 IIITలు, 2 IISER, 4 NITలు,
1 AICTE మరియు 2 నైపుణ్యాభివృద్ధి సంస్థలు)
మరియు
రూ.3,600 కోట్లతో మంజూరైన ప్రాజెక్టులు 78 విశ్వవిద్యాలయాలకు
పిఎం ఉషా క్రింద

| జాతికి అంకితం | ప్రారంభోత్సవం | శంకుస్థాపన |
|---|---|---|
| రూ.6,900 కోట్లు | రూ.3,000 కోట్లు | రూ.3,400 కోట్లు |

దేశవ్యాపంగా విద్యార్థుల విద్యావసరాలను తీర్చే ఒక ముఖ్యమైన అడుగు
దేశవ్యాప్తంగా విద్యా సంస్థల విస్తరణ
దేశంలోని అన్ని ప్రాంతాలలో నాణ్యమైన విద్యా ప్రయోజనం

హాజరగు గౌరవనీయులు

**శ్రీ మనోజ్ కుమార్ సిన్హా**
గౌరవ లెఫ్టినెంట్ గవర్నర్
జమ్మూ అండ్ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం

**శ్రీ జుగల్ కిశోర్ శర్మ**
గౌరవ పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
జమ్మూ అండ్ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం

**డా.జితేంద్ర సింగ్**
గౌరవ కేంద్ర సహాయ మంత్రివర్యులు
శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ

**శ్రీ గులాం అలీ ఖటానా**
గౌరవ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
జమ్మూ అండ్ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం

ప్రదేశం - జమ్మూ | ఫిబ్రవరి 20, 2024, మంగళవారం | సమయం ఉ.11.00గం.లు











డిడి న్యూస్ పై ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

cbc 21201/13/0008/2324


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.